కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
ఆదివారం 14 జనవరి 2024 16 పేజీలు

### రాజన్నను దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్



2లో...

# మకర సంక్రమణం మానవ జీవనం



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : మకర సంక్రాంతి పండుగను పెద్ద పండుగ అని పిలుస్తారు.అల్లుళ్ళు, కోడళ్లు, మనవరాళ్లు, మనవళ్లతో నూతన శోభను తీసుకవస్తాయి. మూడు రోజుల్లో మొదటి ఈ భోగి, రెండవ రోజు సంక్రాంతి మూడవ రోజు కనుమ పండుగ.

సంక్రాంతి అంటే ఏమిటి?

సూర్యుడు ఒక రాశి నుండి మరొక రాశిలోకి ప్రవేశించడాన్ని సంక్రమణం లేదా సంక్రాంతి అంటారు. ఆ విధంగా సూర్యుడు ప్రతినెల ఒక రాశి నుంచి మరొక రాశిలోకి సంక్రమిస్తూనే ఉంటారు. అయితే సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించిన రోజును మకర సంక్రాంతిగా పిలుస్తాం. ఆనందోత్సాహా లతో పండుగ జరుపుకుంటాం. ఈరోజుకు ఉన్న మరో విశిష్టత ఏమంటే ఈరోజుతో దక్షిణాయనం ముగిసి ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుంది.



ప్రతి మనిషిలోనూ నూతన ఉత్సాహాన్నిచ్చే పండుగే సంక్రాంతి

ఈ పండుగను ముచ్చటగా మూడు రోజులు ఇంటా బయట ఉత్సాహంగా జరుపుకుంటారు



2 లో..

### ప్రభుత్వ పథకాల అమలుకు అధికారులు

## సంపూర్ణంగా సహకరించాలి

- ఐదేళ్లలో పెద్దపల్లి జిల్లాను అగ్రగామిగా నిలపాలి
- ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరగకుండా చూడాలి
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు



2లో...

మంథని - ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న గ్యారెంటీ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లటానికి అధికారులు సంపూర్ణంగా సహకరించాలని రాబోయే ఐదేళ్లలో పెద్దపల్లి జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అన్ని శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందని జిల్లాకు సంబంధించిన ప్రతి సమస్య పరిష్కారం అయ్యే దిశగా అధికారులు కృషి చేయాలన్నారు.

### సింగరేణి ఆర్జీ 1లో

## పర్యటించిన సంస్థ సిఅండ్ఎండి



2లో...

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి ఆర్జీ 1 ఏరియాను సంస్థ సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ శనివారం పర్యటించారు. సిఅండ్ఎండిగా బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా ఆర్జీ 1 బంగ్లాస్ ఏరియాకు వచ్చిన సందర్భంగా ఆయనకు జిఎం చింతల శ్రీనివాస్ పూలబొకే అందజేసి శాలువాతో సన్మానించి, స్వాగతం పలికారు. తదనంతరం జిడికె 2వ భూగర్భ గనిలోకి వెళ్లి అక్కడ బొగ్గు ఉత్పత్తి రక్షణ చర్యల గురించి చర్చించారు.

## కంకర సిండికేట్ మాఫియా

2లో...



- బహుపేటలో అడ్డాగా కార్యకలాపాలు - మైనింగ్ అధికారుల అండదండలు
- వారి రశీదే... ప్రభుత్వ రశీదు - ప్రభుత్వానికి ధీటుగా ప్రైవేట్ ప్రభుత్వం
- ఇల్లు కట్టుకునే వారిని గుల్ల చేస్తున్న మాఫియా కింగులు

# మకర సంక్రమణం - మానవ జీవనం

మొదటి పేజి తురువాయి..

ఉత్తరాయణ పుణ్యకాలంకు చాలా ప్రాముఖ్యత కలదు.ఎంతో పుణ్యకాలంగా భావిస్తారు హిందువులు.ఈరోజు ఎవరైనా మరణిస్తే వారు నేరుగా స్వర్గానికి వెళ్తారని కూడా మనవారు విశ్వసిస్తారు.మహాభారతంలో కురుక్షేత్ర సంగ్రామంలో భీష్ముడు నేలకూలినా కానీ ఉత్తరాయణ పుణ్యకాలం కోసం ఆయన తన ప్రాణాలను నిలుపుకొని ఆ రోజు స్వేఛ్ఛా మరణాన్ని పొంది స్వర్గస్తుడైనాడు.స్త్రీలు సంక్రాంతి నాడు ఉదయాత్పూర్వమే లేచి ముంగిల్లో ముగ్గులతో హడావుడితో ఉంటారు.ముగ్గులను గొబ్బెమ్మలతో అలంకరిస్తారు.ఇంటి ముందర హరిదాసుల హరి నామస్మరణతో,గంగిరెద్దుల విన్యాసములతో,మనలను రంజింప చేస్తారు.రైతులకు పంట చేతికి వచ్చి గాదెల్లో ధాన్యం నిండుతుంది.ఆ విధంగా ప్రతి ఒక్కరూ సంతృప్తిగా సంతోషంగా జరుపుకునే పండుగ సంక్రాంతి అందువలన హిందువులు సంక్రాంతి పండుగను తమ సంస్కృతికి పట్టుగొమ్మగా భావిస్తారు.ముగ్గులు వేయడం,గొబ్బెమ్మలు పెట్టడం,ఇలాంటి వాటి వలన ఏదైనా ప్రయోజనం ఉందా అని ప్రశ్నించే నేటి తరం వారికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత మనమీదునే ఉంది.సంక్రాంతి పండుగ హేమంత ఋతువులో వస్తుంది.ఈ కాలంలో వణికించే చలి మనల్ని బద్ధకస్తుల్ని చేస్తుంది.ఈ మాసంలో ధనుర్మాసం మొదలైన నాటి నుండి సంక్రాంతి పండుగ వరకు రాత్రి వేళ కానీ లేదా తెల్లవారు జామున నిద్రలేచి అతివలు నడుము వంచి వాకిళ్లు ఊడ్చి కల్లాపు చల్లి రంగవల్లులతో తీర్చిదిద్దుతారు.దీని వలన శరీరానికి చక్కని వ్యాయామమగును.అంతే కాకుండా మనం వేసే ముగ్గులలో కొంచెం బియ్యం పిండి కూడా కలుపుతారు.ఈ బియ్యపు పిండి చీమలలాంటి చిరు జీవులకు ఆహారంగా ఉపయోగపడుతుంది.



**సంక్రాతి:** ఈరోజు అత్యంత విశిష్టమైన రోజు.ఈ రోజునే సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశిస్తాడు.ఈ రోజుతో దక్షిణాయనం ముగుస్తుంది.ఉత్తరాయనం ఆరంభమైతుంది.ఈరోజున స్వర్గ వాకిళ్లు తెరుస్తారని అంటారు.బెల్లం,గుమ్మడి కాయవంటివి దానంచేస్తారు.పిత్రుదేవతలకు తర్పణం ఇస్తారు.ఈరోజు ఏకొంచెం దానంచేసినా చాలా పుణ్యం వస్తుంది.వస్త్రధానం,ధనం,కంబళ్లు,ధాన్యం ఇలా ఏదైనా దానం చేయవచ్చు.నువ్వులు,బంగారం,కూడా కొంతమంది దానం చేస్తారు.ఇలా చేస్తే పిత్రుదేవతలు అనుగ్రహిస్తారని అంటారు.

**కనుమ:** మూడోరోజు కనుమ పండుగ జరుపుకుంటాం.ఈ పండుగను కర్షకుల పండుగ అంటారు.పశువులకు పూజచేస్తారు.పశువుల కొమ్ములకు పసుపు రాసి కుంకుమ బొట్టు పెట్టి నాడలు కొట్టిస్తారు.పశువుల కాళ్లకు గజ్జెలు,మెడలో గంటలు కడుతారు.అంతే కాకుండా పశువులకు దిష్టి కూడా తీస్తారు.తమ పంటలు బాగా పండాలని,ప్రకృతి వైపరీత్యాల తోనూ చీడపురుగుల తోనూ,పంటలు నాశనం కాకూడదని దేవతలను ప్రార్థిస్తారు.కనుమనాడు ఎవరూ కూడా ప్రయాణం చేయరు.కనుమ నాడు కాకి కూడా కదలదంటారు. కాబట్టి ఆ రోజున బంధువులెవరూ ప్రయాణం చేయరు.కనుమ తరువాతి రోజు ముక్కనుమ.ఈరోజు స్త్రీలు గౌరిదేవి విగ్రహం తయారు చేసుకొని పూజిస్తారు.గంగిరెద్దుల వాళ్లు,హరిదాసుల ,ఆటపాటలు ఆనందాన్ని కలిగిస్తాయి.ధాన్యలక్ష్మి ప్రతిలోగిల్లలో నిండు కుండలా ఏమూల చూసిన కుప్పలుగా,నీవు ధాన్యాల రాశులతో శోభాయమానంగా కనపడుతూ రైతుల కళ్లలో ఆనందం వ్యక్తం అవుతుంది.

### కొంతమంది ధనధాన్య లక్ష్మిని ఈ విధంగా కీర్తిస్తున్నారు

### ఈ పండుగను ధన ధాన్యలక్ష్మిగా కీర్తిస్తారు

**గుండి నివాస్ శర్మ జగిత్యాల,(ధర్మపురి)**

శాంత్యై నమోస్తు శరణాగత రక్షణాయై!
క్షాంత్యై నమోస్తు కమనీయ గుణ శ్రమాయై!
కాంత్యై నమోస్తు దురితక్షయ కారణాయై!
ధాత్ర్యై నమోస్తు ధనధాన్య సమృద్ధి దాయై!!
ఓ మాతృ స్వరూపణి! ధన ధాన్య సమృద్ధి చేసే కల్పవృక్షంగా నిన్ను భావించి భక్తితో వినయంతో ఆరాధిస్తున్నాము.అని ఘనంగా సంక్రాంతి పండుగను ప్రజలు ఆనందోత్సవాలతో జరుపుకుంటారు.

# సింగరేణి ఆర్జీ Iలో పర్యటించిన సంస్థ సిఅండ్ఎండి

మొదటి పేజి తురువాయి..

ఉదయం షిఫ్ట్ కార్మికులతో మాట్లాడి వారితో కలిసి క్యాంటీన్‌లో అల్పాహారం తీసుకున్నారు. కార్మికులందరూ కలిసి కట్టుగా రక్షణతో బొగ్గు ఉత్పత్తి చేయాలని సూచించారు. కంపెనీ ఉద్యోగుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పాటు పడుతుందని అన్నారు. అనంతరం ఏరియా జిఎంలతో బొగ్గు ఉత్పత్తి మెరుగు పరుచుటకు తగుసలహాలు, సూచనలు ఇచ్చారు. వారి వెంట జిఎం పర్సనల్ ఐఆర్‌పిఎం బి.హనుమత్ రావు, ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ, ఆర్జీ 3 జిఎం ఎన్.సుధాకర్, ఎపిఎ జిఎం వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ జిఎం సంజీవ రెడ్డి, జిఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ ఎస్.సాంబయ్య, ఎస్ఓటూజిఎం రాంమోహన్, ఎజిఎం పర్సనల్ లక్ష్మినారాయణ, ఎజిఎం ఈఅండ్ఎం రాంమూర్తి, ఏజంట్లు చిలక శ్రీనివాస్, బి.సైదులు, ఇతర అధికారులు ఆంజనేయులు, ఎస్.ధనలక్ష్మి బాయి,



నాగేశ్వర్ రావు, కిరణ్ రాజ్‌కుమార్, ఆంజనేయ ప్రసాద్, మదన్ మోహన్, బాలసుబ్రహ్మణ్యం, అభిలాష్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, పర్సనల్ మెనేజర్ కిరణ్ బాబు ఇతర అధికారులున్నారు.

# కంకర సిండికేట్ మాఫియా

మొదటి పేజి తురువాయి..

**సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆదాయానికి, ప్రజల జేబులకు చిల్లులు పెడుతూ కోట్లకు పడగలెత్తుతున్న కంకర సిండికేట్ మాఫియా కరీంనగర్ జిల్లా బహుపేటలో గుట్టలను మింగిన అనకొండలు ఒకవైపు ఉంటే... మరోవైపు క్రషర్ల ముసుగులో మాఫియాకు తెరలేపుతున్నారు క్రషర్ యాజమానులు. ఒకరిద్దరు పదుల సంఖ్యలో బినామీ పేర్లపై లీజుకు తీసుకొని కంకర మిషన్లు నడిపిస్తూ సిండికేట్‌గా ఏర్పడి బహుపేట పెట్రోల్ బంక్ ముందు ఆఫీస్ నిర్వహిస్తున్నారు. వీరి ఆఫీసులో రశీదు చింపితేనే వారు చెప్పిన కంకర వారు చెప్పిన రేటుకే తీసుకెళ్లాలి... అలా కాకుండా వీరి సిండికేట్‌లో సంబంధం లేని కంకర క్రషర్‌లో కంకర నింపుకెళ్లితే వీరి మనుషులు బహుపేట నుంచి వేములవాడ కమాన్ వరకు రోడ్డు పక్కన వాహనాల్లో ఉంటారు. కంకర నింపుకొని వస్తున్న లారీలను చెక్ చేసి వారికి సంబంధించింది కానిదైతే తిరిగి కంకర మిషన్ వద్దకు తీసుకెళ్లి ఖాళీ చేయిస్తారు. వారి మాట వినకుంటే మైనింగ్ అధికారులకు సమాచారం అందించి లారీని పట్టిస్తారు. వీరి సిండికేట్‌లో రశీదు తీసుకున్న లారీలను మైనింగ్ అధికారులు కూడా పట్టుకోరని టిప్పర్ యాజమానులు తెలిపారు. ఈ వ్యవహారంలో సిరిసిల్ల పట్టణానికి చెందిన ఇసుక మాఫియా కింగ్ జిల్లాల గ్రామానికి చెందిన వ్యక్తి ప్రధాన సూత్రదారిగా ఉన్నట్లు సమాచారం. సిండికేట్ లేని క్రషర్‌లో 40 ఎంఎం కంకర చిన్న టిప్పర్‌కు 4వేల రూపాయలు లోడింగ్‌కు అవుతుంది. ఇంటి యాజమాని వద్దకు 7000 రూపాయలకు అన్లోడింగ్ చేస్తారు. కానీ సిండికేట్‌లో 6600 ఆఫీస్‌కు కట్టి రశీదు తీసుకుంటే లోడింగ్ చేస్తారు. ఇంటి యాజమానికి వద్దకు వెళ్లే సరికి 9వేలకు ఆన్లోడింగ్ అవుతుంది. దీంతో 2వేల రూపాయలు అదనపు భారం గృహ నిర్మాణదారులకు పడుతుంది. 20ఎంఎం చిప్స్‌రాక్ డస్ట్ అన్ని కూడా అధిక ధరలకు విక్రయిస్తూ వందల కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు. ప్రభుత్వానికి రాయాల్టీ, జిఎస్‌టి రూపంలో ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడంతోపాటు ప్రజల జేబులకు చిల్లు పెడుతున్నారు. ఈ వ్యవహారంపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు చేస్తే తప్ప ఈ మాఫియా ఆగడాలకు అడ్డు లేకుండా పోతుంది. సిండికేట్ మాఫియాకు సంబంధించి వాట్సప్ గ్రూపులు క్రియేట్ చేసి ఏ రోజు ఏ క్రషర్‌లో లోడింగులు చేస్తారని ప్రతీ రోజూ మెసేజ్‌లు పెడుతుంటారు. వారు సూచించిన క్రషర్‌లోకి వెళ్లి మాత్రమే కంకర తీసుకొని రావాలి. క్వారీ కటింగ్ పర్మిషన్ మైనింగ్ అధికారులు ఇవ్వాల్సి ఉంటుంది. మైనింగ్ అధికారులు 10 మీటర్లకు కటింగ్ పర్మిషన్ ఇస్తే క్రషర్ యాజమానులు 200 మీటర్ల వరకు బ్లాస్టింగ్ చేసి పది మీటర్ల వరకే మైనింగ్ వారికి పర్మిట్ చెల్లిస్తారు. ఇదంతా మైనింగ్ అధికారుల మామూలు వ్యవహారం. ప్రతి వారి వద్దకు వెళ్లి మైనింగ్ అధికారులు మేజర్మెంట్స్ తీసుకొని పర్మిట్ ఇచ్చినంత మట్టుకే కటింగ్ చేశారా... లేదా ఎంక్వయిరీ చేయాలి... కానీ ఇక్కడ అలా జరగదు. ఏ కార్వీకి అయినా బ్లాస్టింగ్ పర్మిషన్ ఉండదు. కేవలం లేబర్‌తోనే రాయిని కొట్టించాలి. అలా ఏ క్వారీలో కూడా జరగదు. బ్లాస్టింగ్ చేయాలంటే పోలీసు వారి పర్మిషన్స్ కావాల్సి ఉంటుంది. ఇసుకకు ఎలాంటి పర్మిట్ ఉందో కంకర కూడా అలాంటి వేబిల్ తీసుకొని జారీ చేయాల్సి ఉంటుంది. ఇదంతా రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వారి పర్యవేక్షణలో నడుస్తుంది. అలాగే ఓవర్ లోడ్ వేయకూడదు, కానీ ఆర్టీఓ అధికారుల అండదండలతో ఇది కూడా కొనసాగుతుందని వాధనలు ఉన్నాయి. ఏది ఏమైనా ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని టిప్పర్ యాజమానులు, గృహ నిర్మాణదారులు కోరుతున్నారు.

## రాజన్నను దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్



మొదటి పేజి తురువాయి..

వేములవాడ, ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనరల్ అనిల్ కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దర్శనం కోసం ఆలయంలోకి చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు, ఈవో, అధికారులు ఘన స్వాగతం పలికారు. స్వామివరికి మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించగా, ఈవో కృష్ణ ప్రసాద్ స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలుకు అధికారులు సంపూర్ణంగా సహకరించాలి

మొదటి పేజి తురువాయి..



గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధి విషయంలో రాజీ లేకుండా పనిచేశానని ప్రస్తుతం కూడ అదే రీతిలో ఉంటామన్నారు. ప్రజలు పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరగకుండా చూడాలన్నారు. ప్రజలను కార్యాలయాల చుట్టు తిప్పించుకునే విధానాన్ని మార్చుకోవాలన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా జిల్లాలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలు విజయవంతంగా తిరుగుతున్నారని బసు ్సల్లో మహిళల ఆక్సుపెన్సీ రేట్ దాదాపు 80నుండి 90 శాతం వరకు పెరిగిందన్నారు. మంథని డిపో పరిధిలో 2,12,773మంది మహిళలు, గోదావరిఖని డిపో పరిధిలో 5,67,909మంది మహిళలు, జీరో టికెట్లతో ప్రయాణం సాగించారని అన్నారు. రానున్న సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా ఎంతమంది ప్రయాణం చేస్తారు ఎన్ని బస్సులు అదనంగా కావల్సిఉంటుంది అనే దానిపైన ఆర్టీసీ అధికారులు ముందుగానే జాగ్రత్త పడాలన్నారు. ఆరోగ్య శ్రీని రూ.10లక్షలకు పెంచిన తరువాత జిల్లాలో 1,081మంది ఉపయోగించుకున్నారని అన్నారు. మంథని, పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపాలిటిలకు సంబంధించి యంత్రాంగం పనితీరు మారి సమర్థవంతంగా అబివృద్ధి చేసేలా ప్రణాళికను తయారుచేయాలన్నారు. అన్ని మున్సిపాలిటీలు మాడల మున్సిపాలిటీలుగా మారేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న పనులు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. జిల్లా అభివృద్ధి గురించి ప్రతి 15రోజులకు ఒకసారి కలెక్టర్‌తో సమీక్షిస్తామన్నారు. అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేసి జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్ ఖాన్, రామగుండం సీపీ రెమా రాజేశ్వరి,అదనపు కలెక్టర అరుణశ్రీ ఆర్డీవో హనుమనాయక్,, జడీ సీఇవో శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, జిల్లా వ్యవసా అధికారి ఆదిరెడ్డి,డిఎంఅండ్‌హెచ్‌వవో ప్రమోద్‌కుమార్, డిపివో చంద్రమౌళి, డిఎస్‌వో ప్రేంకుమార్, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడివోలు, తాహసీల్దార్లు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తాం

## - ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్

*వేములవాడ, ప్రభాతవార్త.*

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తానని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ అర్బన్ మండలం చింతల్ తాన, ఆరెపల్లి గ్రామాల్లో కృతజ్ఞత ర్యాలీలో పాల్గొన్నారు. వేములవాడ ఎమ్మెల్యేగా ఎన్నికైన మొదటి సారి గ్రామానికి విచ్చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన విజయానికి అహర్నిషలు కృషి చేసిన గ్రామాల ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముంపు గ్రామాల సమస్యలు అన్ని ఇన్ని కాదు అని ప్రతి గ్రామం సమస్యల మయంగా ఉన్నాయని అన్నారు. గతంలో ముంపు గ్రామాల సమస్యలపై పోరాటం చేసిన వాడిగా ఇక్కడి సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉన్న వాడిగా



తప్పకుండా ముంపు గ్రామాల ప్రజలకు అండగా ఉంటానని అన్నారు. ముంపు గ్రామాల సమస్యలు నాతోపాటు ప్రభుత్వంలో ఉన్న పెద్దలకి కూడా తెలుసనని, వారు కూడా మనతోపాటు ఆందోళనల్లో పాల్గొన్నారని గుర్తు చేశారు. మీ దయతో ఎన్నికల్లో గెలిచానని, ఈ పదవీ ప్రజలకు అంకితం చేస్తున్నానని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం మొదటగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలులోకి వచ్చిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద 10లక్షల వరకు అమలు చేశామని అన్నారు. నా గెలుపులో భాగస్వామ్యులైన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలని తెలిపారు.

## అయోధ్య రాములోరి అక్షింతలు ఇంటింటికి పంపిణీ..

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని 27,25,29వ వార్డులలో ఇంటింటికి రామజన్మభూమి అక్షింతలు పంపిణీ చేశారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను, రాములోరి కరపత్రాలను ప్రత్యేక పూజలు నిర్వహించి రాముని ఫోటోని ప్రతి ఇంట్లోకి తీసుకెళ్ళడం జరిగిందని తెలిపారు. అనంతరం జీడి మల్లేష్, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 1 నుండి 15 వరకు అక్షింతలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 22న అయోధ్యలో శ్రీ బాలరాముల విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న సమయంలో ప్రతి ఇంట్లో దీపావళి పండుగలా జరుపుకుని సాయంత్రం సూర్యుడు అస్తమించిన తర్వాత ఇంటి ముందు ఐదు దీపాలు వెలిగించాలని



కోరారు. ఈ కార్యక్రమంలో ఠాగూర్ రాజేష్, ఠాగూర్ రాకేష్, మోడం రాజు, బూరుగుపల్లి రామ్, సదానందం, నాగపురి విజయ్, గుండ్ల తిరుపతయ్య, పెరుమండ్ల చిరంజీవి, బూరుగుపల్లి కిరణ్, గట్టు రాకేష్, బుర్ర శ్రీనివాస్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆహార ఉత్పత్తి రంగంలో మహిళలకు ప్రభుత్వ ప్రోత్సాహం

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండల కేంద్రంలో సబ్ స్టేషన్ దగ్గర శనివారం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటులో భాగంగా గొర్రె రమ్య ఒక పిండి గిర్ని యూనిట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారతకు మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయుటకు ప్రధానమంత్రి మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్, స్కీమ్ ద్వారా మహిళలకు ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. సర్వోదయ సంస్థ నాబార్డ్ సహకారంతో 90 మంది మహిళలకు ఆహార ఉత్పత్తుల తయారీలో శిక్షణ అందించడం జరిగిందన్నారు. శిక్షణ అనంతరం మహిళలు బిస్కెట్స్, మటన్, చికెన్, చేపలు, పచ్చడలు తయారు చేసి వ్యాపార సంస్థలు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. వ్యాపారం ప్రారంభించడానికి బ్యాంక్ ద్వారా రెండు లక్షల వరకు రుణాన్ని కూడా ఇస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఇలాంటి అవకాశాలు



సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రాజెక్టు మేనేజర్ కవిరాజ్, కో ఆర్డినేటర్ రవి, తిరుమల, ఐకెపి కంప్యూటర్ ఆపరేటర్ శ్రీకాంత్, సిఏ పుల్ల భుజమ్మ, స్వయం సహాయక గ్రూప్ సభ్యులు సరిత తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డుల న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలి

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

హోంగార్డుల న్యాయమైన డిమాండ్ లను వెంటనే పరిష్కరించాలని దీనికి టిజిపిఏ రాష్ట్ర కమిటి సంపూర్ణ మద్దతు ఉంటుందని రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) తెలిపారు. శనివారం తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టిజిపిఏ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హోమ్ గార్డుల పరిస్థితి దయనీయంగా తయారైందని, పోలీస్ శాఖలో విధి నిర్వహణలో నీతి నిజాయితీ, నిబద్ధతతో 24 గంటలకు ఉన్నతాధికారులతో మర్యాదగా ఉంటు పనిచేసే వారికి జీతాలు సరిగా సకాలంలో ఇవ్వక పోవడంతో ఇంటి అద్దె కిరాయిలు, పిల్లల స్కూల్ ఫీజులు, బ్యాంక్‌లలో, ఫైనాన్స్‌లలో తీసుకున్న నెల కిస్తీలు కట్టలేక, కుటుంబ పోషణ దయనీయంగా తయారైందని, హెల్త్ ఇన్సూరెన్స్, సంవత్సరానికి రెండు జతలు యూనిఫాం ఇవ్వాల్సింది ఉండగా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన హోంగార్డ్ ఉద్యోగుల కుటుంబాలకు వెంటనే ఉద్యోగం ఇవ్వాలని, ఐదు సంవత్సరాల నుండి యూనిఫాం అలవెన్స్ రాలేదని, హోంగార్డ్‌ల




న్యాయమైన డిమాండ్ లను వెంటనే స్పందించి నెరవేర్చాలని, సిఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ డిజిపి లకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టిజిపిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల ఇంచార్జీ దార మధు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సిలుముల సంజీవ్, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి సత్యంలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## చల్లూరులో అక్షింతలు ఊరేగింపు..

*వీణవంక, ప్రభాత వార్త:*

చల్లూరు గ్రామంలో శనివారం అయోధ్య రాముని తలంబ్రాల ఊరేగింపు వైభవంగా జరిగింది. ఈ తలంబ్రాలు అయోధ్య నుండి రావడంతో పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు హజరై గ్రామ శివారులో గల పెట్రోల్ బంక్ నుండి ఊరేగింపు ప్రారంభం కాగా మహిళలు పెద్ద సంఖ్యలో మంగళహారతులతో స్వాగతం పలికి గ్రామంలోని వేణుగోపాల స్వామి దేవాలయం వరకు ర్యాలీ సాగింది. అనంతరం భక్తులు మాట్లాడుతూ అఖండ భారతవని ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తు హిందువులంతా మహాయజ్ఞంగా భావించే అయోధ్యలో శ్రీరాముడు ఈనెల 22న ప్రాణ ప్రతిష్ట కాబోతున్నాడని, అంతేకాకుండా ఈనెల 20 నుండి 24 వరకు ప్రతి ఒక్కరు వారి గృహం ముందు ఐదు రోజులు దీపాలు వెలిగించాలని, మందిరంతో దేశం సుబిక్షంగా



వర్ధిల్లుతుందని, నిత్యం రామజపం చేస్తూ స్మరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జ్యోతి రమేష్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పెద్ది మల్లారెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి తో పాటు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## పండుగలు తెలంగాణా సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలు



*గంగాధర,ప్రభాతవార్త.*

తెలంగాణా రాష్ట్రంలో పండుగలు సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తున్నాయని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం మధురానగర్‌లో శనివారం శ్రీకోదండసీతారామస్వామి దేవాలయంలో నిర్వహించిన గోధా రంగనాయకస్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయ కమిటి సాదర స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంక్రాంతి పండగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షంచారు. ప్రజలంతా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్‌పార్టి మండలాధ్యక్షులు పురుమల్ల మనోహర్, నాయకులు రామిడి రాజిరెడ్డి, గ్రామాల ప్రజాప్రతినిధులు ప్రజలు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

## సంతూర్ ముగ్గులపోటీల విజేతలకు బహుమతుల ప్రదానం



*చొప్పదండి ప్రభాతవార్త:*

చొప్పదండి పట్టణంలోని వైశ్యభవన్‌లో సంక్రాంతి సందర్భంగా సంతూర్ సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించగా ఎస్సై ఉపేంద్రచారి విజేతలకు బహుమతులను అందజేశారు. పట్టణంలోని వైశ్యభవన్‌లో ఈ పోటీలను నిర్వహించగా మహిళల నుండి అనూహ్య స్పందన లభించింది. సంక్రాంతి సాంస్కృతి సంప్రదాయాలను ప్రతిభింబించేలా మహిళలు రంగవళ్లులు వేసి పలువురిని అకట్టుకున్నారు. న్యాయ నిర్ణేతలు విజేతలను ప్రకటించగా ఎస్సై బహుమతులను అందజేసి మాట్లాడారు. సంతూర్ వారు ప్రతియేటా ఈ ముగ్గుల పోటీలను నిర్వహించడం హర్షనియమని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, మహేష్ సూపర్‌మార్కెట్ నిర్వహకులు పైడ మహేష్, కటకం మహేష్, బొల్లం సాంబమూర్తి, కొత్తపల్లి లక్ష్మణ్‌బాబు, సుధాకర్, పాల్గొన్నారు.

## శ్రీ అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

మడిపల్లి గ్రామంలో అయోధ్య నుంచి వచ్చిన శ్రీ అయోధ్య రాముని అక్షింతలు ప్రతి ఇంటికి తిరిగి అయోధ్య రామ మందిర్ తీర్థ ట్రస్ట్ వారి అక్షింతలు హనుమాన్ టెంపుల్ వరకు ఊరేగింపుగా వెళ్ళారు. హనుమాన్ టెంపుల్ లో పూజలు చేసి ఇంటింటికి తిరిగి అయోధ్య రామ మందిర్ తీర్థ ట్రస్ట్ వారి అక్షింతలను ఇంటింటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూగల పరుశరాములు, ఎంపిటిసి నేరెళ్ళ వసుంధర వెంకన్న, ఉప సర్పంచ్ పోషిణి సత్యనారాయణ, రామిడి సురేందర్ రెడ్డి, మూగల మొగిళి, ఎగ్గటి హరీష్, ఎగ్గటి శ్రీధర్, నాగపురి విక్రం, రమేష్ బాబు, పెద్దోజు రాజేష్, బండి రంజీత్, మంగ అశోక్, హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# అపర భగీరథుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్

**గంగపుత్రులకు అండగా గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం**

**రాష్ట్రంలో కుల వృత్తుల అభివృద్ధి గత ప్రభుత్వం కృషి చేసింది**

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**



*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

అపర భగీరథుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమర్ పేర్కొన్నారు.జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మత్స్య పారిశ్రామిక సహాకార సంఘం జగిత్యాల వారి 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.జగిత్యాల పట్టణంలో 10 లక్షలతో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన భవనం గతంలో ప్రారంభించడం జరిగింది.చెక్‌డ్యాంలు,కాళేశ్వరం,మిషన్ కాకతీయ ద్వారా ప్రతి చుక్కను ఒడిసి పట్టి తెలంగాణను పచ్చగా మార్చారు.జగిత్యాల నియోజకవర్గంలో 63 కోట్లతో 180 చెరువులు పూడిక తీయడం జరిగింది.గతంలో ఒక్క నాయకుడు చెరువులను పట్టించుకోలేదని అన్నారు.నియోజకవర్గంలో 140 చెరువుల్లో చేప పిల్లల పంపిణీ చేయడం ద్వారా గంగపుత్రులకు ఉపాధి అవకాశాలు మెరుగు పరచడం జరిగింది.గంగపుత్రులకు జగిత్యాల పట్టణంలో 100 పైగా మోపెడ్‌లను అందజేయడం జరిగింది.చింతకుంట చెరువు మినీ టాంక్ బండ్‌గా చేసి ఆధునీకరణ చేయడం జరిగింది.గత పాలకుల నిర్లక్ష్యం వల్ల జగిత్యాల చుట్టూ ఉన్న చెరువులు మురుగు కాలువలు లింక్ చేయడం వల్ల కలుషితం అయి గుర్రపు డొక్కా వంటి మొక్కలు పెరిగి గంగపుత్రులకు ఇబ్బందిగా మారుంది అన్నారు.నియోజకవర్గంలో ఆడబిడ్డల కోసం చెరువుల వద్ద బతుకమ్మ ఘాట్ల నిర్మాణం తద్వారా అందరికీ ఉపయోగంగా మారాయి.గంగపుత్రులకు అండగా గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంది అని గుర్తు చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల నేడు మోగులకు మోకం పెట్టే పరిస్థితి లేకుండా పోయింది అని,ఒక్క రైతు వ్యవసాయ బావిలో క్రేన్‌లతో పూడిక తీయలేదని,నీళ్లు సమృద్ధిగా ఉన్నాయి అని అన్నారు.చెక్ డ్యాం,నిర్మాణం వల్ల నీళ్లు నిలిచి,భూగర్భ జలాలు పెరిగి గంగపుత్రులకు వరంగా మారాయి. అన్నిమండలాల్లో చెక్‌డ్యాంల నిర్మాణం చేపట్టడం కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కృషి చాలా గొప్పది.కుల వృత్తులు అభివృద్ధికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కృషి గంగపుత్రులు మర్చిపోవద్దని కోరారు.చెరువు కట్టలను పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిదీ.చెరువు బాగుంటేనే ఊరు,ప్రజలు బాగుంటారు అని అన్నారు.గొల్లపల్లిరోడ్డులోసైతం నూతనంగా ఫిష్ మార్కెట్ ప్రారంభించుకున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జుంబర్తి రాజ్‌కుమార్ ,మత్స్య పారిశ్రామిక సహాకార సంఘం అధ్యక్షుడు గుమ్ముల అంజయ్య, కట్లకుంట శంకర్,ఆరుముళ్ల నర్సయ్య,జుంబర్తి లక్ష్మణ్,బింగి రాజేశం,ఆరుముల్ల నరేష్,ఎఫ్‌సిఎస్ డైరెక్టర్ అశోక్,ప్యాక్స్ డైరెక్టర్ ఆరుముల్ల గంగారాం ,నరసింహ ,గుమ్ముల శంకరయ్య, చిట్యాల గంగారాం, సుధీర్, అనిల్,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## శ్రీగోదాదేవి రంగనాథుల కళ్యాణోత్సవం

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*



మండలంలోని వెంకటాపూర్ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద,చిన్నమెట్‌పల్లి హనుమాన్ దేవాలయంలో శ్రీగోదాదేవి రంగనాథుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ మేరకు అర్చకులు వేద మంత్రోచరణతో కన్నులపండుగా శ్రీగోదాదేవి రంగనాథుల కళ్యాణం మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ బొయినిపెల్లి సత్యనారాయణ దుంపతులు జరిపించారు.కోరుట్ల నియోజవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శారదలింగారెడ్డి. సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కాంగ్రెష్ పార్టీ బ్లాక్ కమిటి అధ్యక్షుడు పెరమాండ్ల సత్యనారాయణ,పట్టణ,మండల అధ్యక్షులు తిరుమల గంగాధర్,కొంతం రాజం, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెష్ యూత్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి,దేవాలయ చైర్మెన్ కటుకం రాజేష్,మాజీ సర్పంచ్ బొల్లె నర్సయ్య,మాజీ ఉపసర్పంచ్ వితల రవింధర్‌రెడ్డి,రమేష్,భక్తులు పాల్గొన్నారు.

## వరుసగా రెండవ సారి విజేతగా నిలిచిన హన్సిక హాస్పిటల్ టీమ్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



మల్లారెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో మెడికల్ స్టాఫ్ క్రీడా స్పూర్తిని నిలిపేందుకు వివేకానంద మినీ స్టేడియం వేదికగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా హన్సిక,మణికంఠ హాస్పిటల్ జట్లు ఫైనల్‌కు చేరుకున్నాయి.ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన హన్సిక జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది.మొదటగా బ్యాటింగ్ చేసిన హన్సిక హాస్పిటల్ టీమ్ 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 87 పరుగులు చేసింది.తరువాత బ్యాటింగ్‌కు వచ్చిన మణికంఠ హాస్పిటల్ టీమ్ 43 పరుగులకు అలౌట్ అయింది.మణికంఠ హాస్పిటల్ మల్లారెడ్డి,కనెక్ట్ డయాగ్నొస్టిక్ సెంటర్ యాజమాన్యం ఫైనల్ విజేతగా నిలిచిన హన్సిక హాస్పిటల్ టీమ్‌కు రూ.10 వేలు నగదు అలాగే బహుమతులను అందజేశారు.

## కుమ్మరి సంఘ భవనానికి ప్రొసిడింగ్ కాపీ అందజేసిన

**బిజెపి నాయకురాలు భోగ శ్రావణి**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణంలోని 10వ వార్డు లింగంపేటలో కుమ్మరి కుల సంఘ భవనానికి నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ఎంపి లాడ్స్ నుండి మంజూరైన ప్రొసిడెంగ్ కాపీని అందజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా.భోగ శ్రావణి.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న,ఉపాద్యాక్షులు పవన్‌సింగ్,గాదాసు రాజేంధర్,కుమ్మరి సంఘ కార్యవర్గ సభ్యులు,నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా గోదాదేవి రంగనాధుల కళ్యాణం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

గోదాదేవి రంగనాధుల కళ్యాణ మహోత్సవం శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామి ఆలయంలో వైభవంగా జరిగింది. వేద బ్రహ్మణుల మంత్రోచ్ఛరణలతో ఆలయ పూజరులు గోదావేవి రంగనాధులతో కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో గోదాదేవి రంగనాధుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారికి మంగళహారతులతో పాటు కట్న కానుకలు సమర్పించుకున్నారు. కళ్యాణమహోత్సవంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. అనంతరం అన్నధాన కార్యక్రమం నిర్వహించారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా ముగ్గుల పోటీలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*




సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. కళాశాలకు చెందిన పలువురు విద్యార్థినిలు ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థినిలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రిన్సిపాల్ జయలక్ష్మి చేతుల మీదుగా అందచేశారు. కార్యక్రమంలో తెలుగు విభాగ అధ్యాపకులు పిట్ల దాసు, ఉమారాణి, ఉమెన్స్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ వాణిలతో పాటు అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్**

*పెగడపల్లి - ప్రభాతవార్త :*

అన్ని వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. మండలంలోని మద్దులపల్లి గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న బ్రిడ్జిని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించి బ్రిడ్జి మర్మత్తుల పనులు త్వరగా పూర్తి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెల గడవక ముందే బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై ఆసత్య ఆరోపణలు చేస్తున్నారని, వారు ఆధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలు పది సంవత్సరాలలో కూడ పూర్తి చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను ప్రభుత్వం 100 రోజుల్లో ఆమలు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపిన ఆసత్య ఆరోపణలు చేయటం బిఆర్ఎస్ నాయకులు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు తాటిపర్తి శోభరాణి, ఇస్లావత్ తిరుపతి నాయక్, పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, నాయకులు ఒరుగల శ్రీనివాస్, ఆకుల విష్ణు, కడారి తిరుపతి, సింగసాని స్వామి, బలరాంరెడ్డి, సత్తిరెడ్డి, ఆరికట్ల సంజీవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం అనీల్ తదితరులు ఉన్నారు.



# సీనియర్ సిటిజెన్స్ సంక్రాంతి సంబరాలు

<ins>*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*</ins>

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో భోగి,సంక్రాంతి పండుగల సంబరాలను అసోసియేషన్ కౌన్సిలింగ్ కేంద్రం ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా అంబుడ్స్ మెన్ అధికారి కె.కృష్ణారెడ్డి,టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఎండి వకీల్,సభాధ్యాక్షులుగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ వ్యవహరించారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి,శశిధర్,వకీల్‌లుగా మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో కళాకాంతులను నింపే పండుగ సంక్రాంతి అని అన్నారు.సీనియర్ సిటిజెన్స్ అసోసియేసన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ వయోధికులకు భరోసా కల్పించేందుకు తమ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు అభ్యర్థన మేరకు నూతన ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వయోవృద్ధుల సంరక్షణ చట్టం పకడ్బందీగా అమలుకు అధికారులకు ఆదేశాలు



జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.గత రెండు రోజులుగా వివేకానంద స్టేడియంలో ముగ్గుల పోటీలు,పతంగుల పోటీలు,తమ అసోసియేషన్ కార్యాలయంలో చదరంగం,చెస్,క్యారం పోటీలు నిర్వహించారు.శనివారం భోగి,సంక్రాంతి పండుగల సందర్భంగా విశిష్ట సీనియర్ సిటిజన్స్‌కు,ఆదర్శ దంపతులకు సన్మానాలు చేశారు.ముగ్గులు పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ,కన్సోలేషన్ బహుమతులు పొందిన సీనియర్ సిటిజన్ల మహిళలకు జిల్లా అంబుడ్స్ మెన్ అధికారి కృష్ణారెడ్డి,సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ చేతుల మీదుగా,చెస్ చదరంగం,క్యారం,పతంగుల పోటీల్లో,ముగ్గుల పోటీల్లో విజేతలకు రిటైర్డ్ జిల్లా మహిళా సంక్షేమ అధికారి అరిగెల విజయలక్ష్మి,రిటైర్డ్ డిఎస్‌పి సయ్యద్ యూసుఫ్ చేతుల మీదుగా బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు పూసాల అశోక్‌రావు,కొయ్యడ సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శి దిండిగల విట్టల్,జి.రాజ్‌గోపాల చారి,మహిళా కార్యదర్శి కరుణ,పట్టణ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది సతీష్‌రాజ్,కార్యదర్శి మానాల కిషన్,కోశాధికారి సింగం భాస్కర్, జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్‌పల్లి అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,రాయికల్ అధ్యక్షుడు సాయన్న,బుగ్గారం అధ్యక్షుడు కండ్లే గంగాధర్, సారంగాపూర్ అధ్యక్షుడు గంగ రెడ్డి,మల్యాల అధ్యక్షుడు దేవారెడ్డి,కథలాపూర్ అధ్యక్షుడు అల్లూరి బాపురెడ్డి,మేడిపల్లి అధ్యక్షుడు వి.గోవర్ధన్‌రావు, మురళీధర్,ఎక్బాల్ హుస్సేన్, ఎండి ఎక్బాల్,శ్రీనివాసరావు,రంగు రాజయ్య, నాగరాజు,పుత్రయ్య,అల్లూరి బాపురెడ్డి, జిల్లా, డివిజన్,మండలాల,గ్రామా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త

## తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

<ins>*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*</ins>



జగిత్యాల జిల్లా వంజరి పల్లెలో తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం జాయింట్ సెక్రెటరీ ఆరె శంకర్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది.ఇట్టి కార్యక్రమానికి అఖిల భారత తెలంగాణ వంజరి సేవా సంఘం ఉపాధ్యాక్షులు పాపన్క శ్రీనివాస్,వంజరిపెల్లి కుల సభ్యులు పాపన్క రవి,ఆరె మల్లేష్,లవంగ కృష్ణ,లవంగ శంకర్,లవంగం మల్లేశం,ముల్లె నాగరాజు,లవంగ గంగారాం,నవత్ మల్లేశం,పాపన్క హరీష్ మొదలగు వారు కుల సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సమానంగా భావించాలి

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

<ins>*ధర్మపురి,ప్రభాతవార్త :*</ins>



క్రీడల్లో గెలుపోటములు సమానంగా భావిస్తూ,ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు.ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో గోళ్ల కిషన్ స్మారకార్థం వారి మిత్రబృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నీని శనివారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ క్రికెట్ టోర్నీకి తనను ఆహ్వానించినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు.క్రీడాకారులకు అండగా నిలిచేందుకు కృషి చేస్తానని,క్రీడాకారుల కోసం మైదానాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు ప్రసాద్, శ్రీనివాస్, తిరుపతి, నరసింహులు, రఫియొద్దిన్,సుముఖ్,తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ

<ins>*వెల్గటూర్,ప్రభాతవార్త :*</ins>

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో శనివారం అయోధ్య పూజిత అక్షింతలు వైభవంగా నిర్వహించారు.శ్రీరామ భక్తాంజనేయ ఆలయంలో రామయ్య అక్షింతలకు పూజలు నిర్వహించి,పల్లకిలో అక్షింతల కలశంతో పాటు,రాముని చిత్రపటంతో పల్లకి సేవా చేపట్టారు.భజన పాటలతో ఇంటింటికి తిరుగుతూ అక్షింతలను భక్తులకు పంపిణీ చేశారు.మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి అక్షింతలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్,ఆలయ కమిటీ చైర్మన్,వార్డు సభ్యులు,కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు,గ్రామంలోని అన్ని కులా సంఘాల నాయకులు,గ్రామ ప్రజలు పెద్దలు,మహిళలు,పిల్లలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## 55 నుండి 61 సంవత్సరాల లోపు ఉన్న విఆర్ఎల

### వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

### ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరికి విఆర్ఎల వినతి

<ins>*బుగ్గారం,ప్రభాతవార్త :*</ins>



55 సంవత్సరాల నుండి 61 సంవత్సరాలు లోపు ఉన్న విఆర్ఎలకు ఐడిలు రాకుండా చేసి వారసులకు ఉద్యోగాలు కల్పించాలని గత కొన్ని సంవత్సరాలుగా అతి తక్కువ జీతంతో వారసత్వంగా ఈ ఉద్యోగం చేస్తున్నామని గత ప్రభుత్వం విఆర్ఎల సర్దుబాటు కోసం తెచ్చిన జీవో 81,85,98 ప్రకారం 61 సంవత్సరాలుపై బడిన విఆర్ఎ వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించారు.55 నుండి 61 వయస్సు గల విఆర్ఎ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఇప్పటికే చాలా మంది ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా పదవి విరమణ పొందుతున్నారని దీని గురించి ముఖ్యమంత్రి దృష్టికి,రెవెన్యూ శాఖ మంత్రి దృష్టికి తీసుకవెళ్లి మాకు కొత్త జీవో ద్వారా 55 సంవత్సరాల 61 సంవత్సరాల వయస్సు గల విఆర్ఎల వారసులకు ఉద్యోగాలు కల్పించాలి అని ధర్మపురి ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు.ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్ సానుకూలంగా స్పందించి మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తప్పకుండా తీసుకువెళ్లి మీకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారని తెలిపారు. విఆర్ఎల వారసులు అంకుష్,అశోక్,ములగ నర్సయ్య ,తిరుపతి, మోహన్, శ్రీకాంత్, తరాల నర్సయ్య,నవీన్,భూమయ్య,రొండి దుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదా రంగనాయకుల కళ్యాణం

<ins>*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*</ins>



స్థానిక బైపాస్‌రోడ్డు సమీపంలోని శ్రీ అష్ట లక్ష్మి సహిత లక్ష్మి నారాయణస్వామి దేవాలయంలో శనివారం గోధ,రంగనాయకుల కళ్యాణం వైభవోపేతంగా జరిగింది.ప్రత్యేకంగా అలంకరించిన వేధికపై గోదా రంగ నాయకుల కళ్యాణం ఘనంగా జరిగింది.ఆలయ అర్చకులు రమేష్ పాండే,చిన్ను స్వామి,విష్ణువర్ధన్‌స్వామి,వేణుస్వామి కళ్యాణ క్రతువు 3 గంటల పాటు జరిపారు.సంక్రాంతి పర్వదినంతో ఈనెల కార్యక్రమాలు ముగిశాయి.అని సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం విలేకరులకు చెప్పారు.

## వైభవంగా గోదారంగనాథుల కళ్యాణం

<ins>*ధర్మపురి,ప్రభాతవార్త :*</ins>




ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం ఆవరణలో గల శేషప్ప కళావేదికపై గోదారంగనాథుల స్వామి వారి కళ్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు.గోదాదేవి రంగనాథ స్వామి వార్ల ఉత్సవమూర్తులను వేదికపై ఆసీనులను చేసి పూలమాలలతో అలంకరించారు.అనంతరం అర్చకులు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీసూక్తం, పురుష సూక్తం,లక్ష్మి సూక్తంతో అభిషేకం,హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు.తదుపరి వేదమంత్రోత్సవాలతో కళ్యాణ కార్యక్రమం నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.కార్యక్రమంలో దేవస్థానం,ఈవో శ్రీనివాస్, దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు అక్కనపెల్లి సురేంధర్, ఇనుగంటి రమ,గండె పద్మ,దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళ బృందం ద్వారా ప్రజలకు అవగాహన

<ins>*బుగ్గారం,ప్రభాతవార్త :*</ins>



జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు బుగ్గారం పోలీస్ స్టేషన్ పరిధిలో మద్దునూర్ గ్రామంలో పోలీస్ కళా బృందం వారు మూడ నమ్మకాలు,ఆత్మహత్యలు నివారణ,రోడ్డు ప్రమాదాలు,ట్రాఫిక్ నియమాలు,గల్ఫ్ ఎజెంట్‌ల మోసాలు,సైబర్ మోసాలు,నివారణపై అవగాహన,సిసి కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఎస్సై సందీప్ మాట్లాడుతూ నేను సైతం అనే కార్యక్రమం ద్వారా పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్‌స్టేషన్‌కు తెలియపరచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,పోలీస్ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైభవంగా గోదారంగ నాయకుల కళ్యాణం

మెట్‌పల్లి టౌన్ – ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదారంగనాథుల కళ్యాణం వైభవంగా జరిగింది. తిరుప్పావై ధరూర్ మాస ఉత్సవంలో భాగంగా గోదారంగనాథుల కళ్యాణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు–సరోజన దంపతులు, ఆలయ కమిటి నిర్వహకులు మహాజన్ నరసింహులు దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. కాగా పట్టణ మహిళలు, భక్తులు హాజరై కళ్యాణ వేడుకలను తిలకించారు. కాగా ఆలయ పురోహితులు స్వామి వారి కళ్యాణాన్ని వేదమంత్రోచ్ఛరణాల మధ్య ఘనంగా నిర్వహించి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఖాదీ మేనేజర్ మహదేవ్, మంచాల రవీంధర్, గంగాధర్, దొంతుల రాజ్‌కుమార్, సుతారి అంజయ్య, మహాజన్ శివకుమార్, వెంకట్, రాములు, దొంతుల శివకుమార్, గంగుల మురళి, భక్తులు పాల్గొన్నారు.



**ఇబ్రహీంపట్నంలో...**

మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ధనుర్మాస ఉత్సవంలో భాగంగా శనివారం గోదాదేవి రంగనాయకుల కళ్యాణం వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అతిపురాతనమైన శ్రీలక్ష్మి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలోని కళ్యాణ మండపంలో వెంకటేశ్వర స్వామి, గోదాదేవి అమ్మవార్లకు ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో కళ్యాణాన్ని వేదమంత్రోచ్ఛరణాల మధ్య ఘనంగా నిర్వహించారు. అంతకుముందు గోదాదేవి, వెంకటేశ్వరస్వామి ఎదుర్కోలు కార్యక్రమం, గ్రామంలో పల్లకిసేవ జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేరెళ్ళ హేమలత దేవేంధర్, విడిసి సభ్యులు నేరేళ్ళ గజేంధర్, ఏనుగు చిన్నభూమయ్య, బోడ రమేష్, ఇల్లెందుల తిరుమాలాచారి, గోపిడి లక్పతిరెడ్డి, సింగరాజు, మరిగడ్డ శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

## మెల్విన్ జోన్స్‌కు ఘన నివాళి




కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు మెల్విన్ జోన్స్ జయంతి వేడుకలను స్థానిక లయన్స్ క్లబ్, కోటి నవదుర్గా ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు వనపర్తి చంద్రమోహన్ మాట్లాడుతూ మెల్విన్ జోన్స్ అనబడే ఒక్క వ్యక్తితో ప్రారంభమైన లయన్స్ క్లబ్ సేవా సంస్థ 1.4మిలియన్ల సేవకులతో ప్రపంచ వ్యాప్తంగా నిత్యం సామాజిక సేవలను చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కుందారపు మహేందర్, కోశాధికారి కొండబత్తిని అనంతకృష్ణప్రసాద్, మహిళా క్లబ్ కార్యదర్శి కుందారపు ప్రేమలత, సీనియర్ నాయకులు గంద్ర దిలీప్‌రావు, గుంటుక చంద్రప్రకాష్, అల్లాడి ప్రవీణ్, రామ్‌నారాయణ, ఉషాకిరణ్, చాప కిశోర్, మంచాల జగన్, ఏలేటి లక్ష్మారెడ్డి, కనపర్తి శ్రీనివాస్, పడాల నారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని 16వ వార్డులో అయోధ్య రామయ్య అక్షింతలను శనివారం పంపిణీ చేశారు. స్థానిక అతిపురాతనమైన ఆలయం శ్రీమహదేవస్వామి ఆలయంలో అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ బలిజ పద్మరాజరెడ్డి మాట్లాడుతూ రామజన్మభూమి అయినా అయోధ్యలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో ఈ నెల 22న వి గ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం ఉందని, భారతదేశంలోని ప్రతి ఇంటికి రామయ్య అక్షింతలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ గెల్లె గంగాధర్, కట్కూరి లక్ష్మీనారాయణ, చిరుమల్ల ధనుంజయ్, గట్ల శివకుమార్, గంగుల రాజ్‌కుమార్, రవికుమార్, వినోద్, శ్రావణ్, వంశీ, మహేష్, విక్రమ్, శివప్రసాద్, సచిన్, చిరంజీవి మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వలేదని బ్లేడ్‌తో దాడి



కోరుట్ల, ప్రభాతవార్త

మద్యం సేవించేందుకు రూ. 2వందలు డబ్బులు ఇవ్వాలని కోరగా డబ్బులు ఇవ్వడం లేదని ఆగ్రహించిన ఓ వ్యక్తి మరో వ్యక్తిపై దాడి చేసిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం పట్టణంలోని గంగపేట్ ప్రాంతానికి చెందిన గౌస్, షారుఖ్‌లు ఇద్దరు ఇరుగుపొరుగు ఇండ్లలోనే అద్దెకు ఉంటున్నారు. ఈ క్రమంలో తనకు మద్యం సేవించేందుకు డబ్బులు ఇవ్వాలని గౌస్‌ను షారుఖ్ అడుగగా తన వద్ద డబ్బులు లేవని తెలపడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో కోపంతో షారుఖ్ తన వద్ద ఉన్న బ్లేడ్ సహాయంతో గౌస్ గొంతుపై దాడి చేసి గాయపరిచాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందజేయగా, క్షతగ్రాతున్ని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. గౌస్ కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ వివరించారు.

## ఇంటింటా అయోధ్య పూజిత అక్షింతల వితరణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అయోధ్య శ్రీరామచంద్ర మూర్తి పూజిత అక్షింతలను శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఇంటింటా అందచేశారు. భక్తిశ్రద్ధలతో తరలివెళ్లి ఇంటింటా అక్షింతలను అందించారు. మహిళలు మంగళహారతులతో అక్షింతలను స్వీకరించారు. కార్యక్రమంలో జై శ్రీరాం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్తిదారుల సంఘం అధ్యక్షునిగా ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు ఎన్నిక


జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణంలోని ఆడ్తిదారుల సంఘ భవనంలో శనివారం నిర్వహించిన అడ్తిదారుల సంఘం ఎన్నికల్లో అధ్యక్షునిగా ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, ఉపాధ్యక్షునిగా గుత్తి కుమార్, కోశాధికారిగా నవీన్‌లను అడ్తిదారులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ అడ్తిదారుల సమస్యల పరిష్కారం కోసం, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో గతంలో కృషి చేసానని, నాపై నమ్మకంతో మూడోసారి అధ్యక్షునిగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యావాదాలు తెలిపారు.

# మెట్‌పల్లి వార్త

## సదాశివపల్లి చౌరస్తావద్ద జంక్షన్ ఏర్పాటు చేస్తాం

ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని సదాశివపల్లి గ్రామ బస్టాండ్ వద్ద జంక్షన్ ఏర్పాటు చేయనున్నట్టు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శనివారం సదాశివపల్లి స్టేజీ వద్ద ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం చౌరస్తాలో జంక్షన్ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికలకు ముందు గ్రామ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి చౌరస్తాలో జంక్షన్ నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ముందుగా మున్సిపల్ కమీషనర్, రోడ్లు భవనాల శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి సదాశివపల్లి స్టేజీ వద్ద స్థల పరిశీలన చేశారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు తిరుపతి, ఎండి.ఇర్ఫాన్, సురేష్, మున్సిపల్ అధికారులు డీఈ, ఏఈ పాల్గొన్నారు.

## ఇంటింటా అయోధ్య పూజిత అక్షింతల వితరణ



గంభీరావుపేట, ప్రభాతవార్త:

అయోధ్య శ్రీరామచంద్ర మూర్తి పూజిత అక్షింతలను శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఇంటింటా అందచేశారు. భక్తిశ్రద్ధలతో తరలివెళ్లి ఇంటింటా అక్షింతలను అందించారు. మహిళలు మంగళహారతులతో అక్షింతలను స్వీకరించారు. కార్యక్రమంలో జై శ్రీరాం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్తిదారుల సంఘం అధ్యక్షునిగా ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు ఎన్నిక

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణంలోని ఆడ్తిదారుల సంఘ భవనంలో శనివారం నిర్వహించిన అడ్తిదారుల సంఘం ఎన్నికల్లో అధ్యక్షునిగా ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, ఉపాధ్యక్షునిగా గుత్తి కుమార్, కోశాధికారిగా నవీన్‌లను అడ్తిదారులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ అడ్తిదారుల సమస్యల పరిష్కారం కోసం, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో గతంలో కృషి చేసానని, నాపై నమ్మకంతో మూడోసారి అధ్యక్షునిగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యావాదాలు తెలిపారు. నాపై నమ్మకంతో, ఈ బాధ్యతను విస్మరించకుండా, రాబోయే రోజులలో అడ్తిదారులకు ఏ సమస్య వచ్చిన ముందుండి వాటిని పరిష్కరించడం కోసం ప్రయత్నిస్తానని రాజేశ్వర్‌రావు హామీ ఇచ్చారు. అనంతరం ఎన్నికైన పలువురిని అడ్తిదారులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అడ్తిదారులు పలువురు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే వస్త్ర పరిశ్రమకు పూర్వ వైభవం...

**- టిపిసిసి అధికార ప్రతినిధి కటుకం మృత్యుంజయం**

*సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :*



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు పూర్వ వైభవం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని టిపిసిసి అధికార ప్రతినిధి కటుకం మృత్యుంజయం అన్నారు. శనివారం సిరిసిల్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు ఇంకా అధికారంలోనే ఉన్నామనే భ్రమలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కెటిఆర్ ప్రాతినిధ్యం వహించిన సిరిసిల్లలో అరాచకాలు, మాఫియాలు, దోపిడీలు జరిగాయని ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకుల అవినీతి అక్రమాల చిట్టాలు గతంలోనే తాను చెప్పినట్లు గుర్తు చేశారు. కెటిఆర్ అండతో ఇసుక మాఫియాకు తెరలేపి సిరిసిల్ల సహజవనరులను దోచుకున్నారని ధ్వజమెత్తారు. ఒక్కో నెలలో కోట్లాది రూపాయల విలువ గల ఇసుక అక్రమ రవాణా జరిగిందని ఆరోపించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను అన్ని రకాల కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. వస్త్ర పరిశ్రమకు అన్ని చేసిన చెప్పుకునే కెటిఆర్ టెక్స్‌టైల్ పార్క్ ఎందుకు మూతపడిందో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కెసిఆర్ కుటుంబానికి ఎటిఎంలా పని చేసిందని దీనిపై సిఎం రేవంత్ రెడ్డి విచారణ జరపడానికి సిద్ధమయ్యారని పేర్కొన్నారు. జిల్లాలోని స్టోన్ క్రషర్స్‌కు సరైన అనుమతులు లేకుండ నడుస్తుంటే అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ నాయకులు సూర దేవరాజ్, ఆకునూరి బాలరాజ్, మేకల కమలాకర్, కల్లూరి చందన, కంసాల మల్లేశం పాల్గొన్నారు.

## మల్యాలలో 16, 17న జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు



*చందుర్తి, ప్రభాతవార్త.*

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ఈ నెల 16, 17 తేదీల్లో రెండు రోజుల పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి వాలీ బాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు క్రీడల కమిటీ కన్వీనర్ ఈర్లపల్లి రాజు తెలిపారు. ఈ క్రీడల ప్రారంభానికి సిరిసిల్ల ఎమ్మెల్యే, మాజీ మంత్రి కెటిఆర్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ఈర్లపల్లి రాజు క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. ఈ టోర్నమెంట్‌లో గెలుపొందిన జట్లకు ప్రథమ బహుమతి రూ.12వేలు, ద్వితీయ రూ.7వేలు, తృతీయ రూ.5వేలు, నాల్గవ బహుమతిగా రూ.3వేలు అందజేయడం జరుగుతుందని అన్నారు. నగదుతోపాటు షీల్డ్, ప్రశంసా పత్రాలు అందించడం జరుగుతుందని, కన్సోలేషన్ బహుమతులు కూడా అందించడం జరుగుతుందని వెల్లడించారు. ఉమ్మడి జిల్లా క్రీడాకారులు పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ గట్టు లక్ష్మీనారాయణ గౌడ్, టోర్నమెంట్ నిర్వహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రుద్రవరం మిడ్ మానేరు జలయంలో తెప్పల పోటీలు



*వేములవాడ, ప్రభాతవార్త.*

వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో ముదిరాజ్ మత్స్యకార సంఘం వారి ఆధ్వర్యంలో (మిడ్ మానేరు) శ్రీ రాజరాజేశ్వర జలాశయంలో శనివారం నిర్వహించిన తెప్పల పోటీలకు ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుద్రవరం గ్రామ ప్రజలకు, ముదిరాజ్ కులస్తులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి అంటేనే ఆంధ్ర పల్లెటూర్లో కోడి పందాలు, ఎద్దుల పోటీలు గుర్తు కొస్తాయని, అయితే వాటిని మైమరిపించేలా అంతే హుషారుగా తెప్పల పోటీలు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రుద్రవరం గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించిన ముదిరాజ్ కులస్తులను అభినందించారు. తెప్పల పోటీలను ఇతర రాష్ట్రాల్లో చూస్తుంటాం కానీ ఈ పోటీలను మన ప్రాంతంలో నిర్వహించుకోవడం చాలా గొప్ప విషయమని అన్నారు. పోటీల్లో పాల్గొనడం వలన మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం లభిస్తుందని, విజయం సాధించిన విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. సొసైటీల ద్వారా మత్స్యకారులకు రుణాలు మంజూరు చేస్తున్నామని, అందరూ వినియోగించుకోవాలని అన్నారు. మత్స్యకారుల అభ్యున్నతికిప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని అన్నారు.

## ఆలయ పూజారులపై కక్ష సాధింపు చర్యలు సరికాదు

*చందుర్తి, ప్రభాతవార్త.*



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో పని చేస్తున్న పూజారులపై కొంత మంది గ్రామస్తులు అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదని అర్చకులు తంమళ్ల భద్రయ్య అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి ఆలయ అర్చకునిగా పని చేస్తూ ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. దేవాదాయ శాఖ అనుమతి లేకుండా ఆలయ కమిటీని ఏర్పాటు చేసి తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. దేవాదాయ శాఖ అధికారి అనుమతితో ఆలయంలో ప్రతి సట్టి వారాల్లో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తనను, ఒగ్గ పూజారులను ఇబ్బందులు పెట్టేందుకు కొంత మంది ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా దేవాదాయ శాఖ అధికారులు తమకు న్యాయం చేయాలని పూజారి భద్రయ్య కోరారు.

## కన్నుల పండుగగా శ్రీ గోదా రంగనాథుల కల్యాణం





*చందుర్తి, ప్రభాతవార్త.*

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ప్రహ్లాద పర్వతంపై వెలిసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీ గోదా రంగ నాథుల స్వామి కల్యాణం కన్నుల పండుగగా, వైభవంగా జరిగింది. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ప్రతి సంవత్సరం శ్రీ గోదా రంగ నాథుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఉదయం 10.35నిమి షాలకు ఆలయ అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో కల్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం ఆలయంలో కుంకుమ పూజలు, స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కల్యాణ వేడుకలకు మాజీ ఎంపిటిసి ముస్కు పద్మ, నాయకులు డాక్టర్ సత్తన్న, చుట్టూ పక్కల గ్రామాల నుంచి భక్తులు హాజరయ్యారు.

## టెక్స్‌టైల్ పార్క్‌లోని పరిశ్రమలు యధావిధిగా నడిపేందుకు తీర్మానం

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్క్ క్లాత్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నల్‌దాస్ అనిల్ కుమార్ అధ్యక్షతన శనివారం టెక్స్‌టైల్ పార్క్‌లో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కార్మికుల ఉపాధి దృష్ట్యా ప్రభుత్వం ఆర్‌విఎం ఆర్డర్ ఇచ్చినందున ఈ నెల 16 నుంచి టెక్స్‌టైల్ పార్క్‌లోని పరిశ్రమలు యధావిధిగా నడిపేందుకు తీర్మానం చేశారు. ఆర్‌విఎం ఆర్డర్ ఇచ్చినందుకు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు, జౌళి శాఖ డైరెక్టర్ అలుగు వర్షినికి పార్క్ అసోసియేషన్, యాజమానుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## టెక్స్‌టైల్ పార్క్‌లోని పరిశ్రమలు యధావిధిగా నడుస్తాయి..

*సిరిసిల్ల బ్యూరో, జనవరి 13, ప్రభాతవార్త :*

టెక్స్‌టైల్స్ పార్క్‌లో పరిశ్రమలు నడిచేందుకు ప్రభుత్వం ఆర్‌విఎం ఆర్డర్ ఇచ్చినందున యధావిధిగా పరిశ్రమలు నడుస్తాయని సిరిసిల్ల టెక్స్‌టైల్స్ పార్క్ క్లాత్ మాన్యుప్యాక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నల్‌దాస్ అనిల్ కుమార్ తెలిపారు. శనివారం పార్క్‌లో అధ్యక్షులు అనిల్ అధ్యక్షతన యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ పార్క్‌ల పరిశ్రమలకు ఆర్డర్ లేకపోవడం, మాంద్యం కారణంగా ఈ నెల 16 నుంచి పరిశ్రమలు మూసి వేస్తున్నట్లు ప్రకటించామని తెలిపారు. దీంతో వెంటనే ప్రభుత్వం స్పందించి టెక్స్‌టైల్ పార్క్‌లోని పరిశ్రమలకు ఆర్‌విఎం ఆర్డర్ ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్‌విఎం ఆర్డర్ ఇచ్చినందుకు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, డైరెక్టర్ అలుగు వర్షిణీలకు పార్క్ అసోసియేషన్, యజమానుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఆర్డర్ ఇవ్వడంతో తాము తలపెట్టిన పరిశ్రమ బంద్‌ను విరమించుకుంటున్నట్లు ఆయన తెలిపారు. పార్క్‌లోని పరిశ్రమలు యధావిధిగా నడుస్తాయని తెలిపారు.

## బయలాజికల్ ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ



*పెద్దపల్లి, ప్రభాతవార్త.*

తెలంగాణ బయలాజికల్ సైన్స్ ఫోరం పెద్దపల్లి జిల్లా శాఖ 2024 నూతన సంవత్సర క్యాలెండర్లను జిల్లా విద్యాధికారి మాధవి ఆవిష్కరించారు. క్యాలెండర్లను ఉపాధ్యాయ సంఘం నాయకులకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్షణ కోఆర్డినేటర్లు డాక్టర్ పిఎం షేక్, ఐ.విజయ్ కుమార్, సిహెచ్.మల్లేష్ గౌడ్, కవిత, అజీముద్దీన్, పెద్దపల్లి జిల్లా జీవ శాస్త్ర ఫోరం అధ్యక్షులు గూ ళ్ళ అంజన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నరేష్, అసోసియేట్ అధ్యక్షులు కృష్ణ మోహన మూర్తి, మ హిళా ఉపాధ్యక్షురాలు పరిమళా దేవి, కోశాధికారి జి.దేవేందర్, మీడియా సెక్రటరీ మహిపాల్ రెడ్డి, రాజు, రాములు, జీవ శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాబోయే లోక్ సభ ఎన్నికల్లో పెర్క శ్యామ్‌కే మద్దతు

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



రాబోయే లోక్ సభ ఎన్నికల్లో పెర్క శ్యామ్‌కే మా మద్దతని గ్లోబల్ తెలంగాణ (జిటిఎ) ఎన్ఆర్ఐస్ అసోసియేషన్ ఛైర్మన్ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. జిటిఎ ఎన్ఆర్ఐస్ ఛైర్మన్ విశ్వేశ్వర్ రెడ్డి (వాషింగ్టన్ డిసి) ఆహ్వానం మేరకు పెద్దపల్లిలోని స్థానిక వైట్ హౌస్ వద్ద పార్లమెంట్ నాయకులు, టిపిసిసి కార్యదర్శి పెర్క శ్యాంను శనివారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా 2024లో జరుగబోయే పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల గూర్చి సుదీర్ఘంగా చర్చించారు. పెర్క శ్యాం ఎంపీగా తన గెలుపునకు అనుకూలంగా ఉన్న అంశాలు విశ్వేశ్వర్ రెడ్డికి వివరించారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో గ్లోబల్ తెలంగాణ ఎన్ఆర్ఐస్ సభ్యులం పెద్దపల్లి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తే తప్పకుండా తమ మద్దతు ఉంటుందని విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. పెద్దపల్లి అభివృద్ధిలో తమవంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని రెడ్డి అన్నారు.

## టిపిఎల్ సీజన్ 3 క్రికెట్ పోటీలు ప్రారంభం

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

క్రీడలు యువతలో స్నేహభావాన్ని పెంపొందిస్తాయని సెస్ ఛైర్మన్ చిక్కాల రామారావు, ఎంపిపి పడగల మానసలు అన్నారు. ఈ మేరకు తంగళ్ళపల్లి మాజీ జెడ్పిటిసి, ఎంపిటిసి కోడి అంతయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టిఎల్‌పి సీజన్ 3 క్రికెట్ పోటీలను సెస్ ఛైర్మన్ చిక్కాల రామారావు, ఎంపిపి పడగల మానసలు ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు దేహదారుడ్యానికి దోహద పడుతాయని అన్నారు. ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని చాటాలని, గెలుపు, ఓటములు సహజమని పేర్కొన్నారు. క్రీడా పోటీలునిర్వహిస్తూ ట్రోఫిని, కప్‌ను అందిస్తున్న కోడి అంతయ్యను, క్రీడా పోటీల నిర్వహణ కోసం 15వేల రూపాయలను అందించిన కురుమ సంఘం మండల అధ్యక్షుడు ఎగుర్ల కరుణాకర్‌ను వారు అభినందించారు.

# లక్ష్మీదేవరకు మొక్కు చెల్లించుకున్న మంత్రి శ్రీధర్‌బాబు



**మంథని - ప్రభాతవార్త:** మంథని మున్సిపల్ పరిధిలోని బోయినిపేట గ్రామంలోని శ్రీ లక్ష్మి అమ్మవారిని శనివారం రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రిగా తొలిసారిగా బోయినిపేట గ్రామానికి వచ్చిన శ్రీధర్‌బాబుకు గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. లక్ష్మీదేవర బోనాలను సంక్రాంతి రోజున ముదిరాజ్‌లు ఘనంగా నిర్వహిస్తారు. సంక్రాంతి రోజున మంత్రి శ్రీధర్‌బాబు అందుబాటులో ఉండకపోవటంతో నేడు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చెప్పిన ఆరుగ్యారెంటీ పథకాలను ఈ దేవాలయం నుండి ప్రచారం ప్రారంభించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మాజీ వార్డు సభ్యుడు గుండా రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలు శివ, మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, యెల్లెంకి వంశీ, పోలు కనకరాజు,లక్ష్మిరాజం, నరెడ్ల కిరణ్, పర్శవేన మోహన్‌తో పాటు బోయినిపేట ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం

**పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులపై బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ ఏర్పాటు**

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**పెగడపల్లి - ప్రభాతవార్త :** ఎన్నికలలో గెలుపు ఓటములు సహజమని కార్యకర్తలు మనోధైర్యాన్ని కోల్పోవద్దని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ కేసీఆర్ సంక్షేమ పథకాలు, అభివృద్ధితోనే రెండు పర్యాయాలు ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు. ప్రజల తీర్పుకు ఎవరైనా శిరసావహించాల్సిందేనన్నారు. ఓటర్లు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను నమ్మారన్నారు. ఫలితాల్లో లోపాలను క్షుణ్ణంగా చర్చిస్తామన్నారు. ప్రస్తుత ఓటర్లు మంచి ప్రభుతాన్ని పోగొట్టుకున్నామని ఓటర్లలో మదనపాటు మొదలైందన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీ తప్పుడు కేసులపై తమ పార్టీ కార్యకర్తలకు ఆండగా లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నట్లు ఈశ్వర్ తెలిపారు. ధర్మపురి బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు వెంట ఉంటు అండగా ఉంటానని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కార్యకర్తలకు ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఒరుగంటి రమణారావు, ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, స్థానిక సర్పంచ్ మేరుగు శ్రీనివాస్, నాయకులు ఇరుగురాల ఆనందం, ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, కోరుకంటి రాజేశ్వర్ రావు, మాదారపు కర్ణాకర్ రావు, తోట మోహన్ రెడ్డి, ఉప్పులంచ లక్ష్మన్, మీసాల గంగారెడ్డి, తాటిపాముల రాజు, సాయిని రవి, పూల్లురి సత్యనారయణ, గుర్రం తిరుపతి రెడ్డి, నారెడ్డి రాజిరెడ్డి, వెల్మ సత్యనారయణ రెడ్డి, క్యాస రఘునందన్ రెడ్డి, బొమ్మెన స్వామి, రహీం, నగావత్ తిరుపతి నాయక్, ఇరుగురాల అజేయ్, జానీ పాషా, పలుమారు విజయ్, తడగొండ సాగర్, పిట్టల కర్ణాకర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణం



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ పట్టణంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయం ఆవరణలో ధనుర్మాసంలో భాగంగా శ్రీ గోదా రంగనాథస్వామి కళ్యాణ మహోత్సవం శనివారం వేద పండితులు శ్రీధరాచార్యులు, సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. రంగనాథస్వామి, గోదాదేవి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను సర్వంగా సుందరంగా అలంకరించి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు చక్రదర్, శ్రావణ్, బుర్ర ఆగయ్య, అరుణ్‌కుమార్, పుల్లూరి శ్రీనివాస్‌లతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణతంతును వీక్షించారు.

## మంత్రి శ్రీధర్‌బాబుకు అయోధ్య రాముని అక్షింతలు అందించిన విహెచ్‌పి



**మంథని - ప్రభాతవార్త:** అయోధ్య శ్రీరాముని అక్షింతలను శనివారం విశ్వహిందూ పరిషత్తు ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అందించారు. విశ్వహిందూ పరిషత్తు మంథని అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ గుప్త, గర్రెపల్లి వెంకన్న ఆధ్వర్యంలో ఈ అక్షింతలను మంత్రి శ్రీధర్‌బాబు అందించారు. ఈ సందర్భంగా ఆయోధ్య రాముని అక్షింతలు మంథని నుండి వివిధ గ్రామాలకు పంపిణీ చేసే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, ఎంపిపి కొండ శంకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరంభట్ల సంతోషిణీ కాంగ్రెస్ నాయకులు శ్రీరంభట్ల శ్రీనివాస్, పర్శవేన మోహన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన

**- రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం - 317 జీవోను పునఃసమీక్షిస్తాం**

**- సమగ్ర శిక్ష అభియాన్ పోస్టుల భర్తీకి కృషి చేయాలి**

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డికి మెరిట్ అభ్యర్థుల వినతి**

**- సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**- డిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అన్నివర్గాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతుందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.సమగ్ర శిక్ష అభియాన్ నియామకాల్లో మిగిలిన పోస్టులు మెరిట్ ఆధారంగా భర్తీ చేసేందుకు కృషి చేయాలని మెరిట్ సాధించిన అభ్యర్థులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కోరారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో శనివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.సమగ్ర శిక్ష అభియాన్ పోస్టుల నియామకాల్లో రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన పోస్టులు భర్తీ చేయాలని విన్నవించారు.2019 నవంబర్‌లో సమగ్ర శిక్ష అభియాన్‌లో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసి,రాత పరీక్ష నిర్వహించి,2021 జనవరిలో మెరిట్ జాబితా జిల్లాల వారీగా విడుదల చేశారు.వివిధ కారణాలతో సమగ్ర శిక్ష అభియాన్‌లో పోస్టులు మిగిలిపోతున్నాయి.మెరిట్ సాధించిన అభ్యర్థులతో మిగిలిపోయిన పోస్టుల భర్తీకి కృషిచేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విన్నవించారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్‌లో మిగిలిపోయిన పోస్టుల భర్తీ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.డిటిఎఫ్ ఉపాధ్యాయుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల్ని విస్మరించిందని విమర్శించారు.ఉద్యోగ సంఘాలను సంప్రదించకుండా ఇష్టారాజ్యంగా 317 జీవో తీసుకురావడంతో ఉద్యోగ,ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.317 జీవోను సమీక్షించి,ఉద్యోగ సంఘాల అభిప్రాయాలనుపరిగణలోకి తీసుకొని,జోన్ల రూపొందిస్తామని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేయకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలు మూతబడుతున్నాయని,రోజురోజుకు విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందని అన్నారు.ఉపాధ్యాయుల పోస్టుల భర్తీతో పాటు ప్రతి నివాసిత ప్రాంతాల్లో మూతబడిన పాఠశాలలను పునఃప్రారంభిస్తామని జీవన్‌రెడ్డి అన్నారు.సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన జిఎం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబును సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్.వి.సూర్యనారాయణ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు ఆర్జీ 2 ఏరియా ఉద్యోగుల సంక్షేమం, బొగ్గు ఉత్పత్తి తదితర విషయాలపై చర్చించారు. వారి వెంట డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, జూనియర్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి ఉన్నారు.

## సింగరేణి సిఅండ్ఎండిని కలిసిన గుర్తింపు సంఘం నేతలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి రామగుండం రీజియన్ పర్యటనకు వచ్చిన సంస్థ సిఅండ్ఎండి బలరాం నాయక్‌ను గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి తోపాటు తదితరులున్నారు.






## పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది - రామగుండం సిపి రెమా రాజేశ్వరీ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుందని రామగుండం సిపి రెమా రాజేశ్వరీ అన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎఎస్ఐగా పని చేస్తూ ఎస్ఐగా పదోన్నతి పొందిన 8 మంది, హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తూ ఎఎస్ఐగా పదోన్నతి పొందిన 10 మంది, కానిస్టేబుల్‌గా పని చేస్తూ హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతులు పొందిన 19 మంది సిబ్బందినిరామగుండం సిపి రెమా రాజేశ్వరీ తన ఛాంబర్‌లో అభినందించారు. ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు బొర్లకుంట పోచలింగం ఉన్నారు.

# నృసింహాలయాన్ని దర్శించుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్



**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర దేవాలయ ధర్మాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా అర్చకులు,అధికారులు పూర్ణకుంభంతో ఆలయంలోకి స్వాగతం పలికారు.అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వేదమంత్రోత్సవాలతో ఆశీర్వదించిన అనంతరం, ఈవో శ్రీనివాస్ స్వామి వారి శేషవస్త్రంతో పాటు ప్రసాదాన్ని అందించారు.

# ఆర్ఓబీపై మేయర్ సునీల్ రావు వ్యాఖ్యలు అర్ధరహితం

- కేంద్ర ప్రభుత్వ సేతు బందు నిధులు రూ.153 కోట్లతో ఆర్ఓబి నిర్మాణం
- మేయర్ అజ్ఞానంతో, మతిభ్రమించి మాట్లాడుతున్నారు
- మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణం తీగలగుట్టపల్లి వద్ద నిర్మాణం అవుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి(ఆర్ఓబి) మేయర్ సునీల్ రావు చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని, ఆయన వ్యాఖ్యలను బీజేపీ ప్రక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్ తెలిపారు. శనివారం కరీంనగర్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్ఓబీ నిర్మాణంపై గతంలోని కెసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. ఆర్ఓబి నిర్మించాలనే చిత్తశుద్ధి లేదని, లోగడ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధుల వాటాలతో ఆర్ఓబీ నిర్మాణం జరగాల్సి ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. తీగలగుట్టపల్లిలో ఆర్ఓబీ లేని కారణంగా నిత్యం రైళ్ల రాకపోకల సమయంలో వాహనదారులు, ముఖ్యంగా ఆసుపత్రులకు వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డ నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గతంలోని ఎంపీ వినోద్ కుమార్ నామ్ కే వాస్తే ఆర్ఓబీ నిర్మాణం మాయమాటలు చెప్పి మోసం చేశారని ఆయన విమర్శించారు. ఆర్ఓబీపై బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుండడంతో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆర్ఓబి నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. ఇందుకు సంబంధించి రైల్వే అధికారులు, రైల్వే శాఖ మంత్రి, కేంద్ర ప్రభుత్వానికి ఇక్కడి సమస్యను విన్నవించి పలుమార్లు కలిసి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు ప్రారంభించడానికి కృషి చేశారని తెలిపారు. ముఖ్యంగా ఆర్ఓబి నిర్మాణాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వం సేతు బందు పథకం ద్వారా దాదాపు 153 కోట్ల నిధులతో చేపడుతుందన్నారు. ఆర్ఓబీ కేంద్ర ప్రభుత్వం చేపడుతుంటే గత కేసీఆర్ ప్రభుత్వం, ఇక్కడి మున్సిపల్ కార్పొరేషన్ చేసింది ఏంటో మేయర్ సునీల్ రావు ముందు ప్రజానీకానికి స్పష్టం చేయాలన్నారు. ఆర్ఓబీపై బాధ్యత లేకుండా వ్యవహరించి తిరిగి ఎంపీ బండి సంజయ్ గురించి మేయర్ సునీల్ రావు అజ్ఞానంతో మాట్లాడడానికి సిగ్గుండాలన్నారు. సొమ్ము కేంద్రానిదైతే, బీఆర్ఎస్ నాయకులు, మేయర్ లాంటి వ్యక్తులు ఆర్ఓబి విషయంలో ఏదో ఘనకార్యం చేసినట్లు ప్రచారం చేసుకోవడానికి అనవసర వ్యాఖ్యలు చేయడానికి సిగ్గుపడాలన్నారు. మేయర్ సునీల్ రావు ముందు అవగాహనతో మాట్లాడడం నేర్చుకోవాలని ఆయన ఈ సందర్భంగా హితువు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బంగారు రాజేంద్రప్రసాద్, కర్ర సంజీవరెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్, బండ రమణారెడ్డి, నాగసముద్రం, ప్రవీణ్, బీజేపీ మీడియా కన్వీనర్ కటకం లోకేష్, రవి, బండా అంజి, పూర్ణచందర్ రెడ్డి, మంగ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అంజనాద్రి కాలనీలో ముగ్గుల పోటీలు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** శనివారం రామచంద్రపురం కాలనీ రోడ్ అంజనాద్రి కాలనీ నందు ముగ్గుల పోటీలు అంజనాద్రి కాలనీ వెల్ఫేర్ సొసైటీ వారు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాలనీ మహిళలందరూ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగరం యాదగిరి సునీల్ రావు, 34వ డివిజన్ కార్పొరేటర్ బర్కత్ అలీ, 13వ డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీల చేతుల మీదుగా బహుమతులు ప్రధాన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాము గౌడ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# ఖాదీ బోర్డు మున్సిపల్ అధికారుల మీద సిబిసిఐడి ఆధ్వర్యంలో విచారణ జరిపించాలి

- బిజెపి నాయకుల డిమాండ్



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** ఖాదీ బోర్డు భూముల అక్రమణ, ఖాదీ బోర్డుకు చెందిన అద్దె రూముల వ్యవహారంలో మున్సిపల్‌కు చెల్లించవలసిన బకాయిల అవకతవకలపై బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతల ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో సిబిసిఐడి ఆధ్వర్యంలో విచారణ జరిపించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. శనివారం బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బకాయి చెల్లింపుల విషయంలో మున్సిపల్ అధికారులు అవినీతికి పాల్పడడం సిగ్గుచేటని గతంలో బకాయి విషయంలో బిజెపి పట్టణశాఖ తరుపున సమాచార చట్టం కింద బిజెపి వివరాలు కోరితే రెండు సార్లు తప్పుడు సమాచారం అందించారాని ఇప్పుడు 50లక్షల వరకు బాకీ ఉన్నదని అందులో 13లక్షలు చెల్లించామని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. పూర్తి అదారాలతో బిజెపి శాఖ వద్ద సమాచారం ఉందని అవినీతి పాల్పడ్డ అధికారులను శిక్షించే వరకు అందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. అది ఖాదీ బోర్డు అధికారులు, మున్సిపల్ అధికారులు తప్పుడు సమాచారాన్ని బహిరంగ ప్రకటన చేయడం సిగ్గుచేటని ఒక సామాన్యుడు ఇల్లు నిర్మాణం చేపడితే పర్మిషన్ లేదని వెంటనే కూల్చివేస్తున్నారాని మరి 200పై చిలుకు సెంటరు ్ల ఎలాంటి పర్మిషన్ లేకుండా మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతుంటే నిమ్మకు నీరేత్తని మాదిరిగా వ్యవహరిస్తున్నారాని తెలిపారు. ఖాదీ బోర్డు వివారా శైలిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, బిజెవైఎం నాయకలు దొనికెల నవీన్, బండారి రమేష్, తదితరులు

# కరీంనగర్ వార్త

## కన్నుల పండువగా శ్రీ గోదారంగనాధుల కల్యాణమహోత్సవం



- సుద్దాల చెన్నకేశవ స్వామి ఆలయంలో వేడుక
- అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం - భక్తులకు అన్నదానం

**కోనరావుపేట,ప్రభాతవార్త:** శ్రీ గోదారంగనాధుల కల్యాణమహోత్సవం అత్యంత కన్నుల పండువగా నిర్వహించారు. శనివారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేకంగా కల్యాణ మండపం ఏర్పాటు చేసి, స్వామి, అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి, వేధమంత్రోచ్ఛరణల మధ్య కల్యాణ తంతును ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి, స్వామి వారికి ఇరువురికి కల్యాణ పెద్దలుగా సర్పంచ్ దంపతులు, ఎంపీటీసీ సభ్యులు వ్యవహరించారు. కల్యాణమండపంలో ఏర్పాటు చేసిన పెళ్లి పీతల పై వారిని ప్రతిష్టించి, పట్టు వస్త్రాలతో అలకంరించి, ముత్యాల తలంబ్రాలు అమ్మవారి పై పోసి, మంగళవాయిద్యాల మధ్య స్వామివారు మంగళ్య దారణ చేశారు. స్వామి వారి కల్యాణాన్ని విక్షించేందుకు ఇతర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. అనంతరం భక్తులు స్వామి వారికి దర్శించుకోని, కట్నాకానుకలు సమర్పించి, వారి కృపకు పాత్రులయ్యారు.ఆలయ నిర్వహకులు భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో సర్పంచ్ ఉప్పుల దేవలక్ష్మి, ఎంపీటీసీ కాశవేణి మమత, ఉపసర్పంచ్ ఎరవెల్లి నాగరాజు, నాయకులు శంకర్,మహేష్‌యాదవ్, శ్రీనివాస్,సుంకరి రెడ్డి,ఆలయ అర్చకులు మంగళగిరి లక్ష్మయ్య, మంగళగిరి వేణు,భక్తులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఎండోమెంట్ కమీషనర్


**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని శనివారం రాష్ట్ర దేవాదాయశాఖ కమీషనర్ అనిల్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**అంజన్న సేవలో సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే....** కాగా సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు కూడా ఆంజనేయ స్వామి వారి ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ఘన సన్మానం పలికి శ్రీ స్వామివారి తీర్ధ ప్రసాదాలు అందించి సత్కరించారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలో కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం అందిస్తాం

## రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు




మంథని - ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా అధికారంలోకి వచ్చిన తరువాత వందరోజుల్లో వాటిని అమలు చేస్తామని చెప్పా ్రమని దీనిలో భాగంగా రాష్ట్రంలో ఆడపిల్లకు పెండ్లి చేసిన వారికి కళ్యాణ లక్ష్మిపథకం కింద రూ.1లక్షతో పాటు తులం బంగారం అందిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు ఆయన చెకు ్కలను అందించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీచెప్పిన విధంగా చేస్తుందన్నారు. ప్రజలుకాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రభుత్వంలో కూర్చోబెట్టారని తాము చెప్పిన విధంగా ఆడపిల్లకు పెండ్లిచేసిన వారికి పెండ్లి సమయంలో తులం బంగారం అందించే కార ్యక్రమాన్ని త్వరలో రూపొందిస్తామని ఈ పథకం కూడ వంద రోజుల్లో అమలు అయ్యే విధంగా ప్రభుత్వం ప్రణాళికలను తయారుచేస్తుందన్నారు. ఈ సందర్భంగా మంథని మండలంలో 17మంది లబ్దిదారులకు కమాన్‌పూర్ మండలంలో 4గురు. రామగిరి మండలంలో 2, పాలకుర్తి మండలంలో 7 లబ్దిదారులకు ఆయన కళ్యాణ లక్ష్మిచెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, రామగుండం సీపీ రెమా రాజేశ్వరి, మంథని ఆర్డీవో హనుమనాయక్, ఎంపిపి కొండ శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మండల కాంగ్రెస్ అధ క్షుడు అయిలి ప్రసాద్, కమాన్‌పూర్ మండల అధ్యక్షుడు వైనాల రాజు, మంథని మున్సిపల్ కౌన్సిలర్లు పెం డ్రు రమ సురేష్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, మాజీ సర ్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మూల సరోజన, తదితరులు పాల్గొన్నారు.




## చిన్న మల్లయ్యను పరామార్శించిన మంత్రి శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త



మంథని మున్సిపల్ పరిధిలోని గాంధీచౌక్‌లో ఉంటున్న ఒడ్నాల చిన్న మల్లయ్య గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా శనివారం రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు ఆయన నివాసానికి వెళ్లి పరామార్శించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు చిన్న మల్లయ్యకు ధైర్యం చెప్పారు. తిరిగి ఆరోగ్యంగా ఉండి కుటుంబానికి అండగా ఉండాలని చెప్పారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి ఒడ్నాల ప్రవళిక, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, యెల్లెంకి వంశీ, మూల పురుషోత్తం రెడ్డి, పర్శవేన మోహన్‌యాదవ్, మాజీ వార్డు సభ్యుడు టక్కోగారి రాధాకృష్ణ, న్యాయవాది లోకే రాధాకృష్ణ తది తరులు పాల్గొన్నారు.

## యువకులు క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలి

### - సూరయ్యపల్లిలో ఎస్‌పిఎల్ 6 క్రికెట్ టోర్నమెంటు ప్రారంభం




మంథని రూరల్ - ప్రభాతవార్త

యువకులు క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని సీనియర్ జర్నలిస్టు ్రీడాకారుడు మహవాది సతీష్‌కుమార్ అన్నారు. శనివారం మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలో ఎస్‌పిఎల్-6 క్రికెట్ టోర్నమెంటును ఆయన స్థానిక సర్పంచ్ భీముని పుష్ప వెంకటస్వామి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గ్రామీణస్థాయిలో ప్రతిభ కనభరుసూ ్ జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయికి ఎదగాలన్నారు. గ్రామాల్లో క్రీడలను ప్రోత్స హించటానికి అందరు ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు పలువురు స్పాన్సర్ చేసిన టీషర్టులను అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు మంథని ప్రెస్‌క్లబ్ మాజీ ప్రధానకార్యదర్శి ఆర్ల బాపు, కొమురోజు చంద్రమోహన్, ఉపసర్పంచ్ రాజిరెడ్డి, క్రీడాకరులు ఆర్ల దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలు జరగకుండా ముందస్తు నివారణకు అవగహన

పెగడపల్లి - ప్రభాతవార్త :



పండుగ రోజులలో దొంగతనాలు జరగకుండా ముందస్తు నివారణకు అవగహన కల్పిస్తున్న పెగడపల్లి ఎస్‌ఐ సతీష్ తెలిపారు. మండల కేంద్రంలో అవగహనకు సంబంధిచిన పత్రాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు దొంగతనాలు జరగకుండా ముందస్తు నివారణకు అవగహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో అవగహనకై మైక్ ద్వారా అవగహన కల్పిస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగకు పలువురు తమ ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లే క్రమంలో పోలీసు శాఖ తెలిపిన సూచనలు పాటించాలని సూచించారు. పండుగకు ప్రజలు ఆనందోత్స వాలతో జరుపుకోవాలని తమ ఇంటికి తాళం వేసి బట్టల కొనుగోలు కోసం దూర ప్రాంతాలకు, తమ స్వంత ఊళ్లకు వెళ్లే వారు ఇంటి రక్షణ కోసం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఊళ్లకు వెళ్లే వారు ఇంటిలో ఒకరినైన ఉంచి వెళ్లాలని, ఇంటికి తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు పోలీసులకు సమాచారం అందించినచో ఆయా ఇంటి పరిసరాల పట్ల పోలీస్ పెట్రోలింగ్ చేయటానికి వీలుంటుందన్నారు. పోలీస్ శాఖ తెలియజేస్తున్న సూచనలు పాటించి దొంగతనాలు జరగకుండా సహకరించాలన్నారు. అనుమానితుల పట్ల, అత్యవసర సమయంలో 100 నంబరుకు డయల్ చేసినచో పోలీసులు వెంటనే స్పందిస్తారన్నారు. ప్రతి ఒక్కరు దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు పాటించి పోలీసులకు సహకరించాలని ఎస్‌ఐ సతీష్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌ఐ సత్తయ్య, బ్లూకోర్టు పీసీ ప్రవీణ్, పోలీస్ సిబ్బంది, నాయకులు బుర్ర రాములు గౌడ్, విష్ణు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## రైతులను మోసం చేసిన కొనుగోలు సెంటర్లు మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి

మంథని - ప్రభాతవార్త




మంథని మండలం పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిన దానిలో తరుగ పేరుతో రైతుల డబ్బులు కాజేసిన రైస్ మిల్లర్లపై విచారణ జరిపి తగిన విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబుకు రైతు నాయకుడు మూల పురుషోత్తం రెడ్డి శనివారం వినతి పత్రం అందించారు. ధాన ్యం కొనుగోలు కేంద్రాల ద్వార కొనుగోలు చేసిన వరిధాన్యానికి రైస్ మిల్లు యజమానులు డబ్బులు ఇచ్చేటపుడు 40కిలోల బస్తాకు 4నుండి 5కిలోల తరుగుపేరుతో డబ్బులు కట్‌చేసి చెల్లించారని ఆయన పేర్కొన్నారు. ఈవిషయంలో రైస్ మిల్లర్లు కుమ్మకై రైతుల నుండి లోల రూపాయలు దోచుకున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఎన్ని రకాల నిరసనలు చేపట్టినా ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. రైతుల కష్టాన్ని నిలువు దోపిడి చేసిన మిల్లర్లపైన కొనుగోలు కేం ద్రాల నిర్వాహకుల పైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న వలసలు

### - కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న పలువురు బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలంలోని నర్సింహులపల్లె, రామచంద్రాపూర్, జిల్లెల్ల, మల్లాపూర్, బస్వాపూర్ గ్రామాల నుంచి సుమారు 200 మంది రైతులు, యువకులు, వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడి సమక్షంలో జడ్పిటిసి పూర్మాని మంజుల లింగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కేకే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. బడుగు, బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వైద్య శివ ప్రసాద్, మునిగల రాజు, చుక్క శేఖర్, బైరినేని రాము, మల్లేశం యాదవ్, హరిక రెడ్డి, శోభ, మాధవ రెడ్డి, ఎత్తిరెడ్డి శ్రీనివాస రెడ్డి, కొత్త రవీందర్, కృష్ణా రెడ్డి, సత్తు శ్రీనివాస్ రెడ్డి, మందాటి తిరుపతి యాదవ్, మిరాల శ్రీనివాస్ యాదవ్, ఎడ్ల తిరుపతి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శుభోదయ పాఠశాలలో సంక్రాంతి సంబురాలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబురాలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు వేసిన భోగి మంటలు, హరిదాసుల వేషం, ముగ్గులు ప్రతీ ఒక్కరిని ఆలరించాయి. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పల్లెల్లో చాలా గొప్ప సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేస్తుందని అన్నారు. విద్యార్థులకు, మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

## మంత్రి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు చేతుల మీదుగా క్యాంప్ కార్యాలయంలో శనివారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మాజీ కొండగట్టు ఆలయ డైరెక్టర్, సౌత్ జోన్ సెస్టో బాల్ చైర్మన్ జక్కుల దామోదర్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ జిల్లా అధ్యక్షుడు అక్బర్ అలీ, మాజీ ఎంపిపి బెల్లంకొండ విజయేందర్ రెడ్డి, వెంకట్రావ్‌పల్లి సర్పంచ్ చాట్ల సదానందం, కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి యాదగిరి తిరుపతి, రేశవేని కేశవులు, సీలారపు లక్ష్మణ్, సల్లావుద్దీన్, పోగుల వీరారెడ్డి, సెస్టోబాల్ ప్రధాన కార్యదర్శి ఓదెలు యాదవ్, రెఫరీ బోర్డు చైర్మన్ సత్యనారాయణ, ప్రశాంత్ గౌడ్ తదితరులున్నారు.

## సిఅండ్ఎండిని కలిసిన రామగుండం ఎమ్మెల్యే



గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి రామగుండం రీజియన్ పర్యటనకు వచ్చిన సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్‌ను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ శనివారం కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. సింగరేణి కార్మికుల సమస్యలపై చర్చించి, వాటి పరిష్కార మార్గాలు చూపాలని సిఅండ్ఎండిని ఎమ్మెల్యే కోరారు. వారితోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా గోదా రంగనాథ స్వామీ తిరుకల్యాణ మహోత్సవం..





తిమ్మాపూర్,ప్రభాత వార్త:

మండలంలోని ఎల్ యం డి కాలనీలో గల శ్రీశ్రీశ్రీ తాపాల లక్ష్మీ నరసింహ స్వామీ దేవాలయంలో శనివారం శ్రీగోదా రంగనాథ స్వామీ తిరుకల్యాణమహోత్సవం అలయ ప్రదాన అర్చకులు తిరునగిరి వెంకటాద్రి స్వామీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కల్యాణవేడుకల్లో భగవత్ బందువులు అందరు పాల్గొని అంగరంగ వైభవంగా జరిపించడం జరిగింది.స్వామీ వారి కల్యాణం సందర్బంగా పాలక వర్గం గుడిలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అద్యక్షులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,కార్యదర్శి కేతిరెడ్డి ఎల్లారెడ్డి, కోశాదికారి పెండ్యాల కొండల్ రెడ్డి,ఉపాద్యాక్షులు సింగిరెడ్డి చిన్న ఎల్లా రెడ్డి,గుంటుక కనకయ్య,విజేందర్ రెడ్డి,ఎంపీపీ కేతిరెడ్డి వనితా,సర్పంచ్ జక్కని శ్రీవాణి,గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.

## ఆభరణాలు బ్యాంక్ లాకర్‌లో దాచుకోవాలి.. సిఐ

కమలాపూర్, ప్రభాత వార్త:

సంక్రాంతి ఊర్లకు, జాతరకు వెళ్ళే ప్రజలు ఇంట్లో ఖరీదైన బంగారు ఆభరణాలు, డబ్బులు ఉంచవద్దనిప్రజలకు సిఐ సంజీవ్ కుమార్ సూచించారు.తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ గా చేసుకుని దొంగతనాలు చేస్తున్న కేటుగాళ్ళు ఇంట్లో ఉన్న ఆభరణాలు, డబ్బును అపహరించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఆభరణాలను, డబ్బులను సేఫ్ ప్లేస్‌లో భద్రపరుచుకోవాలని తెలిపారు.

## 26వ డివిజన్‌ను సందర్శించిన ఎమ్మెల్యే



గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 26వ డివిజన్ వెంకటేశ్వర కాలనీలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ శనివారం సందర్శించారు. రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని 45వ మాజీ కార్పొరేటర్ ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేయగా, ఈ మేరకు ఎమ్మెల్యే డివిజన్‌ను సందర్శించారు. కాలనీలో తిరుగుతూ ప్రజలను కలుసుకున్నారు. త్వరలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని కమిషనర్‌ను ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు. ఆయన వెంట కార్పొరేటర్ మహంకాళి స్వామి, డివిజన్ అధ్యక్షులు తిరుపతి, మాజీ కార్పొరేటర్ బొమ్మక శైలజ రాజేష్, చుక్కల శ్రీనివాస్, తిప్పారపు శ్రీనివాస్, ఎస్సీ విభాగం కార్పొరేషన్ అధ్యక్షుడు తాళ్ళపల్లి యుగేంధర్, నాయకులు రవీందర్ గౌడ్, సురేష్ గౌడ్, వడ్లకొండ విఠల్, సింహాచలం కల్యాణ్, లంబు, సత్యనారాయణ, భూషణ్, సురేష్, టిఆర్.రఘు, విఠల్, తిలక్, తిరుపతి, రాజు, శ్రీను, కొండా సంపత్, సదానందం, సంతు, శంకర్, శ్రీను, రాగం శ్రీలత తదితరులున్నారు.

## సింగరేణి సిఅండ్ఎండిని కలిసిన కార్పొరేటర్



గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖనిలోని ఇల్లందు గెస్ట్‌హౌస్‌కు వచ్చిన సింగరేణి సిఅండ్ఎండిని ఎన్.బలరాం నాయక్‌ను 11వ డివిజన్ కార్పొరేటర్, యూత్ కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం 11వ డివిజన్‌లో సిఎస్ఆర్ నిధులు కేటాయించి మినర్ వాటర్ ప్లాంట్, హెల్త్ క్యాంప్స్, సిసి రోడ్లు, డ్రైనేజీలు, అభివృద్ధి పనులు చేయాలని కోరారు. దీనికి సిఅండ్ఎండి సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## అంకిరెడ్డిపల్లెలో అక్షింతల శోభయాత్ర



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలంలోని అంకిరెడ్డి పల్లె గ్రామంలో అయోధ్య రామ పూజిత అక్షింతల శోభయాత్ర నిర్వహించి, గడప గడపకు అక్షింతలను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి రాగుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరామ మందిర నిర్మాణం అయోధ్యలో పూర్తి చేసుకొని ఈ నెల 22న శ్రీ బాల రామ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. దేశ వ్యాప్తంగా రామ పూజిత అక్షింతలను వితరణ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 22న విగ్రహ ప్రతిష్ట అనంతరం ప్రతీ ఒక్కరూ ఐదు దీపాలను వెలిగించి శ్రీరామ పూజిత అక్షింతలను తమపై వేసుకొని పునీతులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రాగుల రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పరుశ రాములు, జన జాగరణ సంచలన సమితి సభ్యులు, గ్రామస్తులు తదితరులున్నారు.

## వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవ పోస్టర్ ఆవిష్కరణ..

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి 12వ వార్షిక బ్రహ్మోత్సవ పోస్టర్ ను శనివారం ఆ దేవాలయంలో ఆలయ కమిటి చైర్మన్ సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ బండ సుజాత కిషన్ రెడ్డి, రజిత పుల్లారెడ్డిలతో పాటు గ్రామస్థులు ఆవిష్కరించారు.




## మృతుని కుటుంబానికి అండగా పోచమ్మ యూత్



ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండల కేంద్రంలో 20 రోజుల క్రితం నిరుపేద కుటుంబానికి చెందిన మోతే నరేష్ అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. వారి కుటుంబ దీన స్థితిని చూసి చలించిన పోచమ్మ యూత్ సభ్యులు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. 50 కిలోల బియ్యాన్ని మృతుని కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. సహాయం చేసిన పోచమ్మ యూత్ సభ్యులకు మృతుని కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## సిఅండ్ఎండికి ఎఐటియుసి నాయకుల వినతి



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి సిఅండ్ఎండిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.బలరాం నాయక్‌ను ఎఐటియుసి ఆర్జీ 2 బ్రాంచి సెక్రటరీ జిగురు రవీందర్ ఆధ్వర్యంలో నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఆర్జీ 2 డిస్పెన్సరీలో వైద్య సౌకర్యం, మందుల కొరతను పరిష్కరించాలని, యైటింక్లయిన్‌కాలనీలో ఆర్ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని, అదేవిధంగా చెడిపోయిన రోడ్ల స్థానంలో కొత్త రోడ్ల నిర్మానం చేపట్టాలని, క్వార్టర్స్‌కు మరమ్మత్తులు చేయాలని, పాత డ్రైనేజీ వ్యవస్థ పూర్తి శిథిలావస్థకు చేరినందున మరమ్మత్తులు చేయాలని తదితర సమస్యలపై ఈ వినతి ద్వారా కోరారు. వినతి అందించిన వారిలో నాయకులు ఎల్.ప్రకాష్, కె.రాజారత్నం, బి.అన్నారావు, జి.సాంబశివ రావు, ఎం.మహేందర్, ఎ.రవికుమార్, ఎజ్జ రాజయ్య, కె.రవీందర్, శ్రీనివాస్, అరుణ్ కుమార్ తదితరులున్నారు.

## జిల్లా స్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



జిల్లా స్థాయి జూనియర్ బాల బాలికల సాఫ్ట్ బాల్ పోటీలను ఈ నెల 14న ఉదయం 9గంటలకు గోదావరిఖని ప్రభుత్వ పిజి, డిగ్రీ కళాశాలలో నిర్వహించబడుతుందని పెద్దపల్లి జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ నిర్వహణ కార్యదర్శి భాషబోయిన వాసు తెలిపారు. ఆసక్తి గత క్రీడాకారులు జనవరి 01, 2016 తర్వాత జన్మించిన వారు అర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు 8919885111లో సంప్రదించాలని తెలిపారు.



# కాంగ్రెస్ హామీలను అమలు చేయాలి : సిపిఎం

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 13 ప్రభాతవార్త

గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి అన్నారు. శనివారం సిపిఎం మండల కార్యదర్శి దొంతగాని పెద్దులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాతడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలకు ప్రజలు విరక్తి చెంది మార్పు కోరుతూ కాంగ్రెస్‌కు అధికారం కట్టాబెట్టారన్నారు. గత నవంబర్‌లో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా దృష్టి సారించి అమలు దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు దోడ యాదిరెడ్డి, గుంటోజు శ్రీనివాసచారి, తుమ్మల నర్సిరెడ్డి, కడతాల బిక్షం, కృష్ణ,



నర్సింహా ,కృష్ణ, భిక్షపతి,కేసిరెడ్డి యాదవరెడ్డి,ఉప్పలపల్లి బాలక్రిష్ణ తదితరులున్నారు.

# బెల్టు షాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్ఐ రాఘవేందర్


సంస్థాన్‌నారాయణపురం, జనవరి 13 ప్రభాతవార్త



జుగ్రామాల్లో బెల్టు షాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రాఘవేందర్ హెచ్చరించారు. మండలంలోని లచ్చమ్మగూడెం, పుట్టపాక, సర్వేల్, శేరిగూడెం గ్రామాల్లో శనివారం ముమ్మరంగా మెరుపు దాడులు నిర్వహించి బెల్టు షాపులు నిర్వహించే వారి ఇండ్లను సోదాలు చేశారు. ఎవ్వరైనా బెల్టు షాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. బెల్టు షాపు నిర్వాహకులకు మద్యం అమ్మిన వైన్ షాపు యజమానులపై చర్యలు తీసుకుంటామన్నారు.

# పిఆర్‌టియు తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల, జనవరి 13, ప్రభాతవార్త:



పిఆర్‌టియు తెలంగాణ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ప్రధానకార్యదర్శి బత్తిని భాస్కర్‌గౌడ్,జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ బాదం బిక్షపతి, స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు దంతూరి సైదులు గౌడ్, వైస్ ప్రసిడెంట్ బుద్ద కృష్ణమూర్తి, చిట్యాల మండల శాఖ అధ్యక్షులు కార్యదర్శులు రెబల్ల శరత్, బండ విజయ్‌కుమార్, శాలిగౌరారం మండల శాఖ అధ్యక్షులు రాచకొండ శ్రీధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు గరిశే అంజయ్య, పంతంగి కరుణాకర్‌గౌడ్, పోశం లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాముల వారి అక్షింతలు వితరణ

**చిట్యాల, జనవరి 13, ప్రభాతవార్త:** రాములవారి అక్షింతల వితరణ కార్యక్రమాన్ని మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో చేపట్టారు. శివాలయం, హనుమాన్ తదితర దేవాలయాలలో శుభ్రపరచి భక్తి శ్రద్దలతో ప్రతి గడపగడపకు వెళ్లి రాముని వారి అక్షింతలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కన్నెబోయిన మహాలింగం, గుండాల నరేష్, ఎడ్ల మహాలింగం, దండబోయిన ఆనంద్, చొప్పరి లింగస్వామి, దామరోజు నాగరాజు, సుఖేందర్ చొప్పరి రాజు తదితరులు ఉన్నారు.



# నేడు సంక్రాంతి ముగ్గుల పోటీలు

చిట్యాల, జనవరి 13, ప్రభాతవార్త:

సంక్రాంతి పండుగ సందర్భంగా చిట్యాలలో నేడు ముగ్గుల పోటీలు నిర్వహించ నున్నట్లు ఐద్వా రాష్ట్ర కమిటి సభ్యురాలు జిట్ట సరోజ తెలిపారు. ఐద్వా, డివైఎఫ్ఐ, యస్‌యఫ్ఐ చిట్యాల మండల కమిటీల ఆధ్వర్యంలో జరిపే ఈపోటీలు పట్టణ కేంద్రంలోని బొడ్రాయి బజార్‌లో జరుగుతాయని తెలిపారు. అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# కొర్లపాడ్ టోల్‌గేట్ వద్ద కొనసాగుతున్న వాహనాల రద్దీ

కేతేపల్లి, జనవరి 13, ప్రభాతవార్త:



కేతేపల్లి మండలంలోని జాతీయ రహదారి 65పైన సంక్రాంతి పండుగ సందర్భంగా వాహనాల రద్దీ శుక్రవారం నుంచి కొనసాగుతున్నది. వాహనాల రాకపోకల క్రమబద్దీకరణ అవాంచనీయ సంఘటనలు జరగకుండా కొర్లపాడ్ టోల్‌గేట్ వద్ద పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని కేతేపల్లి ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. సూర్యాపేట వైపుకు వెళ్ళే వాహనాలకు ఇబ్బంది కలుగకుండా టోల్‌గేట్‌లో ఒక వరుసను పెంచామని తెలిపారు. టోల్‌గేట్ వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా ఎప్పటికప్పుడు వాహనాలు వెళ్ళేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

# జనకుంట్ల వెంకటయ్య మృతి బాధాకరం

-ఎమ్మెల్యే బాలు నాయక్

చింతపల్లి ప్రభాతవార్త:



జనకుంట్ల వెంకటయ్య గత పది రోజుల క్రితం ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి కిందపడి మృతి చెందడం బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలం చాకలి శేరుపల్లి గ్రామంలో శనివారం దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మృతుని భార్యకు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, స్థానిక సర్పంచ్ మల్లమ్మ జంగయ్య గౌడ్, జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి, మాజీ జెడ్పిటిసి జటావత్ హరినాయక్, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, నరసింహారెడ్డి, కేశవాణి వెంకటేష్ గౌడ్, బుచ్చయ్య గౌడ్, జనుకుంటల్ భాష, సత్యనారాయణ, మాజీ ఎంపీపీ రవి నాయక్, సాయిరెడ్డి గూడెం సర్పంచ్ కేశవోని రవీందర్ గౌడ్, మద్దెల కొండల గౌడ్, కేశవోని శివ, బూడిద వెంకటయ్య, షేక్ ఆసిఫ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# అనుములలో అయోధ్య శ్రీరాముడి అక్షింతల వితరణ

హాలియా, ప్రభాతవార్త. జూన్ 13:



అయోధ్య రామమందిరం తీర్థ క్షేత్రం నుంచి వచ్చిన శ్రీరాముని అక్షింతలను అనుముల మండలం అనుమల గ్రామంలో శణివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి సంప్రదాయ బద్దంగా రాముడి అక్షింతలను భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో కట్ట సత్యనారాయణరెడ్డి, కౌన్సిలర్ పిల్లి చంద్రకళ అంజనేయులు, ప్రసాద్‌నాయక్, సైదులు, మిట్టపల్లి వాసులు, కుందూరు శ్యాంసుందర్‌రెడ్డి, మిట్టపల్లి శ్రీనివాస్, సింగారపు నగేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో వైభవంగా కూడార్రై ఉత్సవం

హాలియా, ప్రభాతవార్త. జూన్ 13:



హాలియా మున్సిపాలిటీలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సావాలలో భాగంగా శనివారం కూడార్రై ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అష్టాక్షరి సహిత సుదర్శన నారసింహా మూత మంత్ర హోమం,మహాపూర్ణతిని వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఇట్టి కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక శ్రీవిష్ణు సహాస్రనామ పారాయణం, తిరుప్పావై సేవా కాలం జరిపారు. కార్యక్రమంలో గార్లపాటి శోభ, రాజేశ్వరీ, రాజ్యలక్ష్మి, జగతి, పూజారి వెంకటాచార్యులు, తిరుప్పావై భక్త బృందం పాల్గొన్నారు.

# ఇంటింటికీ అయోధ్య శ్రీరాముని అక్షింతల పంపిణి

నాంపల్లి,13జనవరి,ప్రభాతవార్త:

నాంపల్లి మండలంలోని రాందాస్ తండా గ్రామంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధర్వంలో అయోధ్య శ్రీరాముని అక్షింతలను ఇంటింటికి పంపిణి కార్యక్రమంలో భాగంగా శనివారం ముందుగా గ్రామం లోని అన్ని దేవాలయాలలో గ్రామ సర్పంచ్ మెగావత్ నీలారవి నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డిజె భక్తి పాటలతో గ్రామంలోని పుర వీధులలో ర్యాలి నిర్వహించారు.అనంతరం అయోధ్య శ్రీరామ మందిర అక్షింతలను, రామమందిర ఫోటో, కరపత్రాలను ఇంటింటికి పంపిణి చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అయోధ్యనుండి వచ్చిన శ్రీరాముని పూజిత అక్షింతలను ఇంటింటికి పంపిణి చేయడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు ఈ శ్రీరాముని ఆశిస్సులతో గ్రామ ప్రజలు సుభిక్షంగా,సుఖ శాంతులతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ గురుస్వామి రాజా రాం, వార్డు మెంబర్‌లు బాలిజి, లచ్చిరాం సర్దార్, గోపాల్, జగన్, సునీత, హనుమంతు, పాండు,ట్రస్ట్ మండల ప్రముఖ్ కర్నాటి శ్రీహరి, శ్రీరామ భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అతివేగం కారణంగా వ్యవసాయ బావిలో పడిపోయిన కారు

**– ఒకరు మృతి, చాకచక్యంగా తప్పించుకున్న ముగ్గురు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామం నుంచి రంగంపల్లికి వస్తున్న క్రమంలో అతివేగం కారణంగా రోడ్డు పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో కారు పడ్డ సంఘటన పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. ఈ ఘటన ఆస్ట్రేలియాలో ఉద్యోగంచేస్తూ సెలవులపై సొంత ఇంటికి వచ్చిన తుమ్మ బాల వినీత్ రెడ్డి (27) అనే యువకుడు మృతి చెందాడు. బాల వినీత్ రెడ్డి తన స్నేహితులు దుర్గంపూడి సాయితేజ్ రెడ్డి, గాదె అఖిల్ రెడ్డి, అల్లం బాల అనురోహిత్ రెడ్డితో కలిసి మొత్తం నలుగురు నిమ్మనపల్లి నుంచి రంగపల్లికి తమ కారు టిఎస్ 10 ఇఎల్ 2029లో తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ క్రమంల బాల వినీత్ రెడ్డి అతివేగంగా కారు నడుపడటంతో మూల మలుపు వద్ద కారుపై నియంత్రణ కొల్పోయి పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో పడింది. అయితే కారులో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి బావిలో పడిపోయిన వెంటనే కారు డోర్‌ను బలంగా తన్ని ఓపెన్ చేసి కారులో నుంచి బయటకు వచ్చి తాడు సహాయంతో బయటకు వచ్చి, వెంటనే మిగతా స్నేహితులను కాపాడే ప్రయత్నం ఓ పెద్ద బండ రాయిని కారు అద్దాలపై వేశాడు. దీంతో కారు అద్దాలు పగిలి అందులో ఉన్న మరో ఇద్దరు బతికి బయటపడ్డారు. అయితే వినీత్ రెడ్డికి ఈత రాకపోవడంతో, అప్పటికే కారు పూర్తిగా నీట మునగడంతో మృతి చెందాడు. మృతుని తండ్రి విజయ్‌పాల్ రెడ్డి ఫిర్యాదు మేరకు పెద్దపల్లి రెండవ ఎస్ఐ మల్లేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అయితే విదేశంలో ఉద్యోగం చేసుకునే తన కొడుకు స్వదేశానికి పండగకని వచ్చి పరలోకాలకు వెళ్లడంతో పండగ పూట ఆ కుటుంబం శోక సంద్రంలో మునిగిపోయింది. వినీత్ రెడ్డి మరణంతో రంగంపల్లిలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# షాదీఖానా అభివృద్ధికి పనులకు నిధుల మంజూరీ కృషి : జువ్వాడి

కోరుట్ల, ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో ఉన్న షాదీఖానా అభివృద్ధికి త్వరలోనే నిధులు మంజూరీ చేయిస్తామని సీనియర్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. పట్టణంలోని షాదీఖానాను సంబంధిత ఇంజనీరింగ్, మున్సిపల్ అధికారులతో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జువ్వాడి రత్నాకర్‌రావు మంత్రిగా ఉన్న సమయంలో ఈ షాదీఖానా మంజూరీ చేయించామన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు బీఆర్ఎస్ మాజీ ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు, ప్రస్తుత బీఆర్ఎస్ ఎమె ్మల్యే సంజయ్‌కుమార్ కూడా ఈ షాదీఖానాను అస్సలు పట్టించుకోలేదన్నారు. పేద ముస్లీం, మైనార్టీ ప్రజలకు ఈ షాదీఖానా ఎంతో ఉపయోగంగా ఉంటుందని, త్వరలోనే ముఖ్యమంత్రి ద్వారా ఈ షాదీఖానా అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరీ చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, ఉమ్మడి కరీంనగర్ డీసీసీ ప్రధాన కార్యదర్శి రోజోజు సదానందాచారి, ఉపాధ్యక్షుడు నయీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, నాయకులు అంకం ప్రకాష్, రిజ్వాన్, వసీం, రహీం, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# భోగి-సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండల ప్రజలందరికీ బోగి, సంక్రాంతి, కనుమ పండగ శుభాకాంక్షలను సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు సంక్రాంతి పండుగ ప్రతీకలని అన్నారు. మూడు రోజుల సంక్రాంతి పండుగ తెలంగాణ పల్లెల్లో సందళ్లు, సరదాలు, జ్ఞాపకాలు, గొబ్బెమ్మలు, డూడూ బసవయ్యలు, వివిధ రకాల ముగ్గులతో పంచే పెద్ద పండగని అన్నారు. ధనిక, పేద తేడాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ప్రతి పండుగలో సంస్కృతితోపాటు శాస్త్రీయత దాగి ఉందని అన్నారు. మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో, భోగ్యాలతో, ధణ ధనా ్యలతో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే సన్నిహితులు, బంధువులతో ప్రతి కుటుంబం కలకలలాడుతూ ఈ సంక్రాంతి పండుగ సరదాగా జరుపు కోవాలని సూచించారు. మిత్రులకు, శ్రేయోభిలాషులకు తన సహచరులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# వరి గడ్డివాము దగ్ధం

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద మండల కేంద్రంలో జంగం శంకర్ అనే రైతు తన వద్ద ఉన్న పశువుల దాన కోసం ఆయన వ్యవసాయ పొలంలో పశువుల దాన కోసం నాలుగు, ఐదు ఎకరాలకు సంబంధించిన వరి గడ్డి వాము నిలువు చేశారు. శుక్రవారం రాత్రి గడ్డి వాము దగ్గర మంటలు రావడంతో దగ్గరికి వచ్చే సరికి మంటలతో చెలరేగుతూ పూర్తిగా గడ్డివాము దగ్ధమైనట్లు రైతు తెలిపాడు. మంటలు నియంత్రించే ప్రయత్నం చేసిన ఎలాంటి ఫలితం దక్కలేదని ఆవే దన వ్యక ం చేశారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.



# లయన్స్ క్లబ్ కోరుట్ల కోటినవదుర్గా సంక్రాంతి ముగ్గుల పోటీలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని కళాశాల మైదానం లయన్స్ క్లబ్ కోటి నవదుర్గా ఆధ్వర్యం లో సంక్రాంతి ముగ్గుల పోటీలు శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ పోటీలను క్లబ్ జెడ్‌సీ అల్లాడి శోభ నేతృత్వంలో చేపట్టగా న్యాయనిర్ణేతలుగా ప్రముఖ వైద్యులు స్వాతి అనూప్, ప్రియాంక, అనురాధవేణుగోపాల్, శృతి అన్వేష్‌లు వ్యవహరించారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి సిహెచ్.మేఘన (ఎల్ఈడీ టివి), ద్వితీయ బహుమతి ఎం.లావణ్య (టావా సెట్), తృతీయ బహుమతి సిహెచ్.వెన్నెల (టావా సెట్), 4వ బహుమతి ఈ.శ్రీనిధి (హాట్ బాక్స్)లను మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు వనపర్తి రమ్య, కార్యదర్శి కుందారపు ప్రేమలత, కోశాధికారి కొండబత్తిని రాధిక, లయన్స్ గుంటుక కవిత, చాప వందన, ఆడెపు కమల, మంచాల రోజారమణి, కనపర్తి రమాదేవి, రుద్ర సుజాత, భారతి, రజినిలు పాల్గొన్నారు.

# హోల్‌సేల్ మొబైల్ దుకాణంతో నిరుపేదల పొట్టలు కొట్టొద్దు

**ప్రజాపోరాట సమితి అధ్యక్షులు నూనె వెంకటస్వామి**

**కట్టంగూర్, జనవరి 13,ప్రభాతవార్త;** కట్టంగూరు మండల కేంద్రంలో ఇటీవల ప్రారంభం కానున్న గుజరాత్‌కు చెందిన హోల్సేల్ మొబైల్ భారీ షాపింగ్ మాల్‌ను స్థానిక రెవెన్యూ,పోలీస్ అధికారులు, గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు చొరవతో ప్రారంభించనీయవద్దని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఈమేరకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐకి అందజేశారు. ఈసందర్భంగా నూనె వెంకటస్వామి మాట్లాడుతూ పెద్ద మొబైల్ హోల్‌సేల్ దుకాణం ప్రారంభం అయితే ఇప్పటికే పదిమంది చిన్న దుకాణదారులు,మరియు వారిపై ఆధారపడిన వందమంది కుటుంబ సభ్యులు జీవనం కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.కట్టంగూరు లాంటి చిన్న పట్టణంలోని పదిమంది దుకాణదారులను కాపాడాలన్నారు.

# భక్తులకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులకు సూచించారు. రాజన్న ఆలయ గెస్ట్ హౌస్‌లో శనివారం దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్, ఆలయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వచ్చే మాసంలో మేడారం జాతర నేపథ్యంలో వేములవాడ రాజన్న క్షేత్రానికి భక్తుల తాకిడి పెరిగే అవకాశం ఉన్నందున ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. సమావేశంలో దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ అధికారులున్నారు.

# వ్యవసాయ పంపుసెట్లకు జియో ట్యాగింగ్ లేదు : డీఈ తిరుపతి

కోరుట్ల, ప్రభాతవార్త

వ్యవసాయ పంపుసెట్లకు జియో ట్యాగింగ్ లేదని మెట్‌పల్లి డివిజినల్ ఇంజనీరు పి.తిరుపతి అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వ్యవసాయ వినియోగదారులు ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని, అసత్య ప్రచారాలకు నమ్మవద్దన్నారు. సబ్ స్టేషన్ పరిధిలోగల 11కెవీ ఫీడర్లపై నియంత్రికలు మాత్రమే అనుసంధానం చేశామని, వ్యవసాయ పంపుసెట్లకు లేదని స్పష్టం చేశారు. గతంలో ప్రారంభించిన 2021 ట్రాన్స్‌ఫార్మర్‌ల మ్యాపింగ్ ప్రక్రియ మాత్రమే చేపట్టామన్నారు.

# ఘనంగా సంక్రాంతి ఉత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలో రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ కోరుట్ల నగర శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమ ప్రధాన వక్త గోనె భూమయ్య సంక్రాంతి ఉత్సవ విశిష్టతను వివరిస్తూ రాష్ట్రీయ స ్వయం సేవక్ శాఖ మాధ్యమంగా పిల్లలో మానసిక వికాసాన్ని, శరీర దృఢత్వాన్ని నిర్మాణం చేసి వాళ్లలో దేశభక్తిని, తల్లిదం డ్రుల పట్ల గౌరవాన్ని, తమ ధర్మం పట్ల స్వాభిమాన్ని నేర్పిస్తుందన్నారు. మనమంతదా నిజమైన దేశచరిత్రని, ధర్మ విచక్షనని ఎరిగి దేశ సాంస్కృతిక, వారసత్వ సంపదని కాపాడాలని వివరించారు. హిందువుల 5వందల సంవత్సరాల అయోధ్య రామమందిర కల జనవరి 22న నెరవేరుతున్న సందర్భంలో యావత్ జాతి మొత్తం ఆ రోజు దీపావళి పండుగ వాతావరణంలో ఉత్సవంగా ప్రతి ఇంటిలో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవాహ గట్ల ప్రవీణ్‌కుమార్, జిల్లా సహాయ వ్యవస్థ ప్రముఖ్ గట్ల శివకుమార్, చిట్యాల శివ, గంగుల రాజ్‌కుమార్, నారవేణి వేణు, రవి, ప్రసాద్, రాజశేఖర్, సృజన్, ధనుష్, రంజిత్, మణికంఠ, స్వయం సేవకులు పాల్గొన్నారు.




# పేకాటరాయుళ్ల అరెస్ట్

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణ శివారులోని మెట్‌పల్లి రోడ్‌లో పేకాట ఆడుతున్న సమాచారం మేరకు దాడి చేసి పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం మెట్‌పల్లి రోడ్ ప్రాంతంలోని శ్రీసిద్ధి వినాయక కళా ఆర్ట్స్‌లో పేకాట ఆడుతున్నారని సమాచారం అందడంతో దాడి చేశామని ఈ దాడిలో 12మంది పేకాట రాయుళ్ల పట్టుకొని వారి నుండి రూ. 39వేల 360 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు వివరించారు.

# రైతులకు చివరి ఆయకట్టుకు నీరు అందించడమే నా లక్ష్యం

## - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే నా లక్ష్యం అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. శనివారం పట్టణంలోని డి 86 కెనాల్‌ని సందర్శించి మాట్లాడారు. రైతుల పంట పొలాలకు సరిపడా సాగునీరు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డి 86 కెనాల్‌కు సంబంధించి ఉప కాలువలను సమీక్షించి గత పది సంవత్సరాలుగా ఉప కాలువలు పూడికతో నిండి ఉండటం వలన రైతులకు సాగునీరు అందక ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయాన్ని సంబంధిత రైతులు నా దృష్టికి తీసుకు రాగా, ఎక్స్‌వేటర్ల సహాయంతో కాలువలో పది సంవత్సరాలుగా పేరుకుపోయిన షీల్డ్‌ను, చెత్తా చెదారాన్ని తొలగించడం జరిగిందని అన్నారు. కాలువలో ఉన్న పూడిక తీసి ఉప కాలువల



మరమ్మత్తులు చేపట్టి నియోజక వర్గంలోని క్రింది ప్రాంత రైతులకు కాలువల ద్వారా నీరు అందిస్తామని ఎమ్మెల్యే రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎస్పి డిఈ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, సారయ్య, అధికారులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఊరు వెళ్తున్నారా... జర భద్రం !

## - పోలీసు శాఖ వారి సూచనలు పాటించి దొంగతనాల నియంత్రణకు మండల ప్రజలు సహకరించాలి

## - ముస్తాబాద్ ఎస్ఐ కె.శేఖర్ రెడ్డి

ముస్తాబాద్, ప్రభాతవార్త.

సంక్రాంతి పండుగ దృష్ట్యా చాలా మంది దూర ప్రయాణాలు చేస్తుంటారని, ఇదే అదునుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారని, ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముస్తాబాద్ ఎస్ఐ కె.శేఖర్ రెడ్డి మండల ప్రజలకు సూచించారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని, రాత్రి వేళల్లో గల్లీ గల్లీకి పోలీసు శాఖ పెట్రోలింగ్ ఉంటుందని, ఈ విషయం మండల పరిధిలోని ప్రజలు కూడా గమనించి, జాగ్రత్తలు తీసుకొని పోలీసు వారికి సహకరించాలని సూచించారు. దూర ప్రాంతాలకు వెళ్లే వారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలపాలని, దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకొని ఊరెళ్లిన వారి ఇంటిపై నిఘాని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంక్ లాకర్లలో భద్ర పరుచుకోవడం క్షేమం లేదా ఎక్కువ రోజులు ఊర్లకు వెళ్లే వారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలని అన్నారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలని అన్నారు. మెయిన్ డోర్‌కు తాళం వేసి వెళ్లేటప్పుడు ఆ యొక్క తాళం కనిపించకుండా డోర్ కర్టెన్స్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. వీలైతే హోం అల్లారం సిస్టంను ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని, బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదని, తమతోపాటే తీసుకెళ్లాలని అన్నారు. గ్రామాలకు వెళ్లే వారు




ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలని అన్నారు. విలువైన వస్తువుల సమాచారాన్ని వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని అన్నారు. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కార్లలో పెట్టడం చేయరాదని, ద్విచక్ర వాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలని, రోడ్లపై నిలుపరాదని అన్నారు. ఆరు బయట వాహనాలకు హ్యాండిల్ లాక్‌తోపాటు వీల్ లాక్ చేసుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వాచ్‌మెన్ లేదా సిసి కెమరాలను ఏర్పాటు చేసుకోవడం మంచిదని అన్నారు. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టూ పక్కల వారికి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఖచ్చితంగా సమాచారం అందించాలని అన్నారు. అనుమానాస్పదంగా తమ వీధులలో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని అన్నారు.

# వ్యవసాయ పంప్ సెట్‌లకు జియోట్యాగింగ్ లేదు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

వ్యవసాయ పంపు సెట్‌లకు జియో ట్యాగింగ్ ఉండదని విద్యుత్‌శాఖ డివిజనల్ ఇంజనీర్ పి.తిరుపతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల పత్రికలలో వచ్చిన వార్తలపై ఆయన స్పందిస్తూ వ్యవసాయ వినియోగదారులు ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని, అసత్య ప్రచారాలు నమ్మవద్దని కేవలం సబ్‌స్టేషన్ పరిధిలోని 11కెవి ఫీడర్‌పై ట్రాన్స్ ఫార్మర్‌లకు మాత్రమే అనుసంధానం చేయడం జరుగుతుందని, వ్యవసాయ పంప్‌సెట్‌లకు ఎలాంటి జియోట్యాగింగ్ చేయడం లేదని స్పష్టంగా తెలియజేశారు. గతంలో జరిగిన 2021సం.లో ప్రారంభించిన ట్రాన్స్ ఫార్మర్ల మ్యాపింగ్ మాత్రమే చేపట్టడం జరిగిందని తెలిపారు.

## కల్వచర్లలో ప్రజాపాలనపై అవగాహన కార్యక్రమం

రామగిరి-ప్రభాతవార్త

మండలంలోని కల్వచర్ల గ్రామంలో మంత్రి శ్రీధర్‌బాబు కార్యక్రమాలు ఉన్నందున తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజాపాలన ఆరు గ్యారెంటీల పథకాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో కళాకారులు కొండ్ర వెంకన్న తన బృందంతో మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, అభయహస్తం, రైతు భరోసా పథకాల పైన అవగాహన కల్పిస్తు మాట, పాట రూపం లో ప్రజలను చైతన్యం చేసే ప్రయత్నం చేసారు, ఈ కార్యక్రమంలో కళాకారులు ఈదునూరి పద్మ, జనగామ రాజనర్సు, ఇల్లందుల మల్లేశం, దీకొండ శ్రావణ్, సలెంద్ర రాజన్న, జిన్న రమ, కన్నూరి రేణుక, మాడ శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడికి ఘన సన్మానం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావును కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు శనివారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ మున్సిపల్ అభివృద్ధికి రూ.10కోట్ల రూ.లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంజూరు చేయించిన జువ్వాడి నర్సింగరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, కౌన్సిలర్లు యామరాజయ్య, మర్రి సహదేవ్, రాజేశ్వర్‌గౌడ్, పిప్పెర రాజేష్, పూదరి నర్సాగౌడ్, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# యువతీ యువకులతో సెల్ఫీ దిగిన ఎమ్మెల్యే

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ మండలం రుద్రావరం గ్రామంలో శనివారం ఓ ప్రైవేట్ కార్యక్రమానికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అక్కడే ఉన్న మహిళలు, విద్యార్థులు శీనన్నతో సెల్ఫీ దిగేందుకు ఉత్సాహంగా ఉండటంతో గమనించిన శీనన్న వెంటనే వారితో సెల్ఫీ దిగారు. ఆది శీనన్నతో సెల్ఫీ దిగడం ఎంతో సంతోషంగా ఉందని మహిళలు పేర్కొన్నారు. అడగ్గానే సెల్ఫీ దిగినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలతో మమేకమై ఉండే నాయకుడు వేములవాడ ఎమ్మెల్యేగా గెలుపొందడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.

# 50వ వసంతాల పౌర హక్కుల సంఘం సభ కరపత్రం ఆవిష్కరణ



పెద్దపల్లి, ప్రభాతవార్త.

పౌర హక్కుల సంఘం 50 వసంతాల ముగింపు సభలు మార్చి 9, 10న హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి తెలిపారు. ఈ మేరకు పెద్దపల్లిలోని అమరుల స్థూపం వద్ద ముగింపు సభలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. పౌర హక్కుల సంఘం ఆవిర్భవించి 50 ఏళ్ల అయిన సందర్భంగా గత డిసెంబర్‌లో గుంటూర్‌లో 50 వసంతాల ప్రారంభ సభ జరిగిందని, తిరిగి హైదరాబాద్‌లో 50 వసంతాల ముగింపు సభ జరుపుకోవడం జరుగుతుందని, సభకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడుశ్రీపతి రాజగోపాల్, ఉపాధ్యక్షులు నర వినోద్, ఇసి మెంబర్లు బందారి రాజలింగయ్య, రెడ్డి రాజుల సంపత్, బొంకూరి లక్ష్మణ్, యాదవనేని పర్వతాలు, విరసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య, రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, ప్రధాన కార్యదర్శి ఎరుకల రాజన్న, డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కారెంగుల నరేందర్, ప్రజా సంఘాల నాయకులు పులిపాక రవీందర్, ఒదెలు, గట్టయ్య, రవి తదితరులున్నారు.

# అయోధ్య అక్షింతల పంపిణీ

రుద్రంగి ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రంలో శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్టు ఆధ్వర్యంలో అందించిన అయోధ్య శ్రీరామ ప్రాణ ప్రతిష్ఠ అక్షింతలను శ్రీరామ భక్తులు శనివారం రుద్రంగి మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్య అక్షింతల పంపిణీకి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారని తెలిపారు. అయోధ్యలో జనవరి 22న నిర్వహించే శ్రీరాముడి ప్రతిష్ఠపన అనంతరం అక్షింతలను ఆశీర్వచనంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గట్ల మీనయ్య, నాయకులు అభిలాష్, వెంకటష్, నర్స రెడ్డి, రమేష్, ప్రభాకర్, శ్రీనివాస్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కిరాణా దుకాణాలపై ఎక్సైజ్ దాడులు అమానుషం

నేరేడుచర్లటౌన్ జనవరి 13 ప్రభాతవార్త

హిందువుల ప్రత్యేకమైన పండుగ సంక్రాంతికి బెల్లంతో కూడిన పిండివంటలు చేసుకోకుండా బెల్లం విక్రయాలపై కిరాణా దుకాణాలపై ఎక్సైజ్‌శాఖ దాడులు చేయడం అమానుషమని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు, తెలంగాణ వ్య.కా.సంఘం సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. శనివారంఆయన నేరేడుచర్ల సిపిఐ కార్యాలయంలో మాట్లాడుతూ ఇతర మతస్థుల పండుగలకు ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీలు, బట్టలు, బిర్యానీలతోపాటు ఇస్తుంటారని,అయితే అందుకు అభ్యంతరం లేదని కేవలం హిందువుల పండుగలు జరిగే సందర్భంలో బెల్లం అమ్మకాలు జరపవద్దని, బెల్లం అమి మ్రతే సారాయి తయారు అవుతుందనే నెపంతో కిరాణా దుకాణాలపై ఎక్సైజ్‌శాఖ దాడిచేసి బెల్లం అమ్మకాలపై ఉక్కుపాదం మోపడం సమజసంకాదన్నారు. హిందువులు పండుగలకు పిండివంటలు చేసుకోకుండా అడ్డుగా నిలవడం సమంజసం కాదన్నారు. తెల్లరేషన్ కార్డ్ కలిగిన ప్రతి హిందు కుటుంబానికి 2కేజీల బియ్యంతోపాటు 2కేజీల నూనె, ప్యాకెట్



బియ్యం,పిండి లాంటి వస్తువులతో కూడిన సంక్రాంతి కిట్ అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు అమరారపు పున్నయ్య, అఖిల భారత యువజనసమాఖ్య సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇవి ఎలక్ట్రిక్ బైక్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

నేరేడుచర్లటౌన్ జనవరి 13 ప్రభాతవార్త

నేరేడుచర్లలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇవి ఎలక్ట్రిక్ బైక్ షోరూంను శనివారం కోదాడ శాసనసభ్యురాలు నలమాద పద్మావతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలక్ట్రిక్ బైక్‌కు ఉపయోగించడం వలన కాలుష్యాన్ని నివారించవచ్చని దీనిని గమనించి ప్రజలు ఎలక్ట్రిక్ బైక్‌లను వినియోగించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల కాంగ్రెస్‌పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి, నూకల సందీప్‌రెడ్డి, కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, నూక ల సుగుణమ్మ, రణపంగ నాగయ్య, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, అలక సరిత, షేక్ బాషా, కుంకు సులోచన, షేక్ షహనాజ్, బెట్టెతండా సర్పంచ్ మాలోతు మోతీలాల్,గరిడేపల్లి మాజీ ఎంపిపి పైడిమర్రి రంగనాథ్, కాంగ్రెస్ నాయకులు పాల్వాయి కృష్ణమూర్తి, కట్ట రామారావు, కొణతం సీతారాంరెడ్డి, పాండునాయక్, తాళ్ల సురేష్‌రెడ్డి, రాచకొండ అజయ్, చింతమల్ల సైదులు, గజ్జల కోటేశ్వరరావు, యలంచెరువు



రవీందర్‌రెడ్డి, కటికం రమేష్, నరసింహారావు, అంతటి శ్రీను, త్రిపురం అంజన్‌రెడ్డి, రామకృష్ణ, నక్క రమాదేవి, మచ్చ శ్రీను, ఎలక్ట్రిక్ బైక్ షోరూం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పుష్పాభిషేకం

మేళ్లచెరువు జనవరి 13 ప్రభాతవార్త



స్థానిక శ్రీగోదాభూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి,భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ధనుర్మాస ఉత్స వ కార్య క్రమాల్లో భాగంగా పుష్పాభిషేకములు, సహస్రనామ అర్చనలు, 30వభాగం తిరుప్పావై పాశురపఠనములు, ప్రవచనములు, కుం కుమార్చనలు, సప్తహారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువులో 13,656 దరఖాస్తులు ఆన్‌లైన్ పూర్తి

మేళ్లచెరువు జనవరి 13 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్, తహసిల్దార్ జ్యోతి మాట్లాడుతూ మండలంలోని 14 గ్రామపంచాయితీలపరిధిలో వచ్చిన ప్రజాపాలన, అభయహస్తం, ఆరు గ్యారంటీల పథకంలో 13,656 దరఖాస్తులు ప్రజలనుండి అందాయని శుక్రవారం సాయంత్రానికి పూర్తిగా 13,656 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పేర్కొన్న ఫార్మట్‌లో వివరాలన్నింటిని దరఖాస్తులలో చూసి ఒక్కొక్కటిగా నమోదు చేశామని, దరఖాస్తులన్నీ ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ఈనెల 17వరకు పూర్తి చేయాల్సి ఉందని, నాలుగు రోజులు ముందుగానే పనులు వేగవంతంచేసి ఆన్‌లైన్ నమోదును పూర్తి గావించామని తెలిపారు. శ్రద్ధ, పట్టుదలతో పనిచేసిన సిబ్బంది అబ్దుల్‌రహమాన్, చక్రవర్తి, కృష్ణ, సందీప్, అశ్వని, కృష్ణవేణి, వెంకటేష్, రాజశేఖర్, నర్సింహారావు, రాంబాబుతోపాటు అన్ని గ్రా మ పంచాయితీల కార్యదర్శులను, కార్యాలయ సిబ్బందిని అభినందించారు.

## పిచ్చయ్య ఆశయసాధనకు కృషి చేయాలి

### -సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 13 ప్రభాతవార్త




పారుపల్లి పిచ్చయ్య ఆశయసాధనకు కృషి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. హుజూర్‌నగర్ మండలంలోని శ్రీనివాసపురంగ్రామంలో సీపిఎంపార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ పారుపల్లి పిచ చ్చయ్య 21వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి సిపిఎం నాయకులు పూలమాలవేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ పిచ చ్చయ్య మరణించి 21 సంవత్సరాలు గడిచి oదన్నారు. నాటి కాలంలో ప్రజా సమస్యలపై ఎత్తి న జెండా దించ కుండా అనేక ఉద్యమాలు, పోరాటాలు చేసిన వ్యక్తి కామ్రేడ్ పిచ చ్చయ్య అనా న్నరు. సిపిఎంపార్టీ మాజీ ఎమ్మెల్యేలు అరిబండి లక్ష్మీనారాయణ, జూలకంటి రంగారెడ్డిలు ఎమ్మెల్యేలుగా ఉన్నపుడు సలహాలు, సూచనల మేరకు ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి మాదూరి నరసింహాచారి, మండలకమిటి సభ్యులు తంగెళ్ల వెంకటచంద్ర, నూకల లక్ష్మీనరసింహ, శాఖమూరి శేషగిరిరావు, తంగెళ్ల గోపరాజు, వెంగళ్‌రెడ్డి, నారాయణరెడ్డి, శాకమూ రి శశికళ, పారుపల్లి పూర్ణావతి, సంజీవరెడ్డి, వెంగల్‌రెడ్డి, మట్టారెడ్డి, కట్ట చినగోపాలరావు, కట్ట కృష్ణారావు, బిందువెంకటేశ్వర్లు, పారుపల్లి శ్రీను, పోలబోయిన సురేష్, శాఖమూరి కృష్ణమూర్తి, కుక కడపు స్వామి, పిచ చ్చయ్య కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను దేశ ప్రజలు సద్వినియోగం చ్చేసుకోవాలి

వలిగొండ ప్రభాతవార్త:

దేశంలోని నిరుపేదల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పతకాలను దేశ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ నోడల్ అధికారి కమలావర్ధన్‌రావు(ఐపీఎస్) అన్నారు. ఆర్థిక అభివృద్ధి సాధించాలని ప్రజలకు సూచించారు. మోడల్ డైరెక్టర్‌సుజల, ఏపీఎం జాని, కందుల నరేష్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెరికసంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే పద్మావతి

నేరేడుచర్లటౌన్ జనవరి 13 ప్రభాతవార్త



నేరేడుచర్లలో పెరికసంఘం నూతన క్యాలెండర్‌ను శనివారం కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి ఆవిష కరించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి, నూకల సందీప్‌రెడ్డి, పెరికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కటికం లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు కీతా భద్రయ్య, ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి జనార్ధన్, కోశాధికారి వనపర్తి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నిగడాల సైదులు, మీడియా ఆర్గనైజింగ్ ప్రతినిధి సుందరి కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కీత కనకరావు, మల్లేపల్లి సైదులు, పిన్నెల్లి కోటేశ్వరరావు, ప్రచార కార్యదర్శి దొంగరి వెంకన్న, గౌరవ సలహాదారులు బొలిశెట్టి రామ్మూర్తి, కార్యవర్గసభ్యులు ముత్తినేని శ్రీనివాస్, బొలిశెట్టి మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జయంతి

నేరేడుచర్లటౌన్ జనవరి 13 ప్రభాతవార్త




లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు లయన్ మెల్విన్‌జోన్స్ జయంతిని శనివారం నేరేడుచర్లలోని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎస్ ఆర్టీసి సౌజన్యంతో 100మంది దివ్యాంగులకు లయన్స్‌క్లబ్ ఆర్ధిక సహాయంతో ఉచిత బస్‌పాస్‌లను అందజేసి పండ్లను పంపిణీ చేసిన సందర భ్ంగా క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధులు మాట్లాడుతూ మెల్విన్ జోన్స్ స్థాపించిన లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థలో ప్రస్తుతం 15లక్షల మంది క్లబ్ సభ్యులు సుమరుగా 50వేల క్లబ్‌లు ప్రపంచవ్యాప్తంగా సుమారు 210 దేశాలలో సమాజానికి విరివిగా సేవే లక్ష్యంగా లయన్స్‌క్లబ్ సేవలు అణగారిన వర్గాలకు, భూకంపాల తాకిడికి, వరద బాధితులకు, పాఠశాలలకు, ఆరోగ్యం క్షీణించిన పేదలకు సేవలందిస్తుందని తెలిపారు. ప్రపంచ దేశాలలో అగ్రభాగాన ఉండి సమాజానికి సేవలందించడం గొప్పవిషయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, క్లబ్ సభ్యు లు మాతంగి సైదులు, గంట రంగారెడ్డి, చిత్రం విశ్వనాధ్ తదితరులు పాల్గొన్నారు.

# మనిషి జీవితంలో వినోదం తప్పని సరి

**- రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు**

**మంథని - ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరి జీవితంలో వినోదం తప్పనిసరిగా ఉండాలని వినోదం కోసం చాలా దూరం వెలుతుంటారని ప్రస్తుతం మంథనిలో ప్రజలకు వినోదం అందించటానికి ఎస్ఆర్ సినిమాస్ మల్టిపెక్స్ ఏర్పాటు కావటం సంతోషకరమని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురి గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన ఎస్ఆర్ సినిమాస్ మల్టిఫెక్స్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలోని ప్రజలకు వినోద కార్యక్రమాల కోసం సినిమా టాకీసులు గతంలో ఉన్నవి నేడు కనురుగైయ్యాని ఇలాంటి తరుణంలో ఎస్ఆర్ సినిమాస్ మల్టిఫెక్స్‌ను నిర్మించి ప్రజలకు వినోదం అందించటం అభినందనీయమన్నారు. ఇలాంటి వాటిని ప్రజలు ఆదరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మల్టిఫెక్స్ యజమానులు ముస్కుల జనార్ధన్‌రెడ్డి, ముస్కుల సురేందర్‌రెడ్డి, సహేందర్‌రెడ్డితో పాటు వారి బాగస్వాములు వివిధ మండలాల ప్రజాప్రతినిదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు



# సింగరేణిలో ఇక సూపర్ వైద్యం అందజేస్తాం

**- పది సంవత్సరాల తరువాత పర్యటించిన సింగరేణి చైర్మన్**
**- ఓపెన్ కాస్ట్, భూగర్భ గనులను స్వయంగా సందర్శించిన సిఅండ్ఎండి**
**- అధికారులు, కార్మిక వర్గాలలో జోష్ నింపిన చైర్మన్ బలరాం నాయక్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థలో త్వరలో కార్మికులకు సూపర్ స్పెషాలిటీ తరహాలో వైద్య సేవలు అందిస్తామని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ అన్నారు. సింగరేణి కాలరీస్ సంస్థ చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన రెండు వారాలలోనే రామగుండం ప్రాంతంలో బలరాం నాయక్ నాయక్ పర్యటించడం గమనార్హం. ఈ నెల 3వ తేదీన చైర్మన్‌గా పూర్తి స్థాయి బాధ్యతలు చేపట్టిన బలరాం నాయక్ 12వ తేదీ రాత్రి రామగుండంలో పర్యటించడం విశేషంగా సింగరేణీయులు భావిస్తున్నారు. శుక్రవారం రాత్రి వచ్చిన బలరాం నాయక్ ఓపెన్ కాస్ట్ గనులు, అండర్ గ్రౌండ్ గనులు సందర్శించడం కార్మిక వర్గాలతోపాటు అధికారులలో కూడా జోష్ కలిగినట్లుగా కనిపిస్తుంది. రాత్రి డ్యూటీలో ఉన్న కార్మికులను స్వయంగా కలవడం, వారితో మాట్లాడటం వారి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం కార్మికులలో ఒకరకమైన ఆనందాన్ని, సంతృప్తిని ఇచ్చిందని కార్మికులు భావిస్తున్నారు. అలాగే ఉదయం గనిపైన కార్మికుల క్యాంటీన్‌లో కార్మికులతో టిఫిన్ చేయడం లాంటి చర్యలు కార్మికులను ఒకే కుటుంబం



అనే భావన అనుభూతి పొందినట్లు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో కార్మికులతో మాట్లాడుతూ త్వరలోనే రామగుండం ప్రాంతంలో ఒక సూపర్ స్పెషాలిటీ స్థాయి ఆసుపత్రి వైద్య సేవలు అందిస్తామని స్వయంగా కార్మికులతో ఒక సంస్థ చైర్మన్ చెప్పడం లాంటి మాటలు సినిమాలలోనే కనిపిస్తుందని, అమలులో మాట్లాడిన వ్యక్తి సింగరేణి సంస్థ చైర్మన్ హోదాలో ఉన్న బలరాం నాయక్ అని చెప్పవచ్చు. ఏది ఏమైనప్పటికీ సింగరేణి సంస్థ చైర్మన్ బాధ్యతలు స్వీకరించాక కార్మికులను కలవడం నిజమైన అనుభూతి కలుగుతుందని కార్మికులు అంటున్నారు. ఇది ఇలా ఉండగా సింగరేణి చైర్మన్ పదవీలో ఉన్న అధికారి గడిచిన పది సంవత్సరాల కాలం నుంచి రామగుండం ప్రాంతంలో ఒక్కసారి కూడా పర్యటించకపోవడం గమనార్హం. గత చైర్మన్ ఎన్.శ్రీధర్ మాత్రమే పర్యటనకు రాలేదని చెప్పవచ్చు. అంతకు ముందు ఉన్న చైర్మన్‌లు పిపి విలియం, ఎపివిఎన్ శర్మ, హీరాలాల్ సమారియా, నర్సింగ రావు లాంటి అధికారులు రామగుండం ప్రాంతంలో అనేక సందర్భాలలో రోజుల తరబడి పర్యటించి, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుట కోసం, ప్రణాళికను రూపొందించే వారు. ఒక్క మాటలో చెప్పాలంటే శ్రీధర్ మినహాయిస్తే చైర్మన్‌గా పదవీ బాధ్యతలు నిర్వహించిన వారందరూ ఈ ప్రాంతంలో అనేక సందర్భాలలో పర్యటించారు. మొత్తం మీద సింగరేణి చైర్మన్ ఆకస్మిక పర్యటన కోల్ బెల్ట్ ఏరియాలో ప్రధాన సంచలనం సృష్టించింది.

# ముందస్తు భోగి సంబరాలు నిర్వహించిన ఉద్యమకారులు

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ముందస్తుగా భోగి మంటలు పెట్టి ఉద్యమకారులు అందరూ ఆనందోత్సవంగా జరుపుకున్నారు. అనంతరం గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ... రాష్ట్ర సిఎం ఏనుముల రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యమకారుల కష్టాన్ని గుర్తించిన రేవంత్ రెడ్డి కి అభినందనలు తెలిపారు. తెలంగాణ ఏర్పడి 10 సంవత్సరాలు అయినా కూడా ఏ ఉద్యమకారునికి న్యాయం జరగలేదని అన్నారు. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రతి సభలో ఉద్యమకారులను అందరిని గుర్తించి అన్ని సంక్షేమ పథకాలలో క్రియాశీలకంగా పనిచేసిన ఉద్యమకారులను గుర్తించి గౌరవం ఇవ్వాలని భోగి మంటల దగ్గర కోరుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కర్రె లక్ష్మారెడ్డి, కర్క మోహన్ రెడ్డి, కొల్లూరి రాజేశం, సాతురి రాజేశం, అమ్ముల శంకర్, మాటేటి శంకర్, బండారి చంద్రయ్య, మాటూరి నర్సయ్య, కందుల సదాశివ, పెద్దిరెడ్డి రాజిరెడ్డి, దొడ్ల బాబురావు, పెద్దిరెడ్డి భగవన్ రెడ్డి, వేల్పుల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# కరాటేలో బ్లాక్ బెల్టులు, ప్రశంస పత్రాలు అందజేసిన డిఎస్పి



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** మెట్‌పల్లి పట్టణంలోని శ్రీసూర్యోదయ హైస్కూల్‌లో శనివారం జపాన్ కరాటే చోటు ఫెడరేషన్ సంస్థ తెలంగాణ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ అండ్ ఎగ్జామినర్ సెన్సాయి ఎంఎస్ పాషా, జగిత్యాల జిల్లా ఛీఫ్ ఇన్‌స్ట్రక్టర్ పసునూరి అవినాస్‌ల ఆధ్వర్యంలో బెల్టులు, ప్రశంస పత్రాల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో 55మంది విద్యార్థిని, విద్యార్థులకు బెల్ట్ ఎగ్జామ్ నిర్వహించగా అందులో 11మంది విద్యార్థులు బ్లాక్ బెల్ట్ సాధించారు. బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులకు మెట్‌పల్లి డిఎస్పి రవీంధర్‌రెడ్డి చేతుల మీదుగా బెల్టులు, ప్రశంస పత్రాలు అందజేశారు. ఈమేరకు డిఎస్పి మాట్లాడుతూ శారీరక దృఢత్వం, మానసికోల్లాసంతోపాటు ఆకతాయిల నుండి తామను తాము రక్షించుకోవడానికి కరాటే ఎంతో దోహదపడుతుందని ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులందరు చిన్న నాటి నుండే కరాటే శిక్షణ ఇప్పించి మెరుగైన విద్యార్థులుగా తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణ్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ ట్రస్ట్ అధినేత శ్రీనివాస్, కరాటే మాస్టర్లు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్‌బాబు



**రామగిరి-ప్రభాతవార్త:** రామగిరి మండల భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో శనివారం భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం జిల్లా అద్యక్షులు చిలువేరు స్వామి ఆద్వర్యంలో ఏర్పాటు సమావేశానికి ముఖ్య అతిథిగా ఐటీ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు హాజరై సంఘం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో లొంకకేసారం సర్పంచ్ ఎండి మంజూర్,భవన నిర్మాణ జిల్లా కమిటి సభ్యులు తిరునహరి రాజు,ఎస్కే షరీఫ్,బైరి శంకర్,మండలాల అద్యక్షులు తొగరి చంద్రయ్య, సుధాకర్, లక్ష్మీనారాయణ, సంతోష్, స్వామి, ఏసుదాసు, కుమారస్వామి, చంద్రమౌళి, సతీష్, మల్లేష్, పుల్లయ్య, కుసుమ సురేష్ తదితర కార్మికులు పాల్గొన్నారు.


వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, బీర్‌పూర్, భీమారం
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్,
కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్,
హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364